ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
fb.com/vaartha
Published from Tadepalligudem,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
25-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 176 పేజీలు: 10+4 వెల: 6.50

ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి: రైతుల డిమాండ్ 5లో

కమలాహ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

## ఎక్సైజ్‌లో భారీ అక్రమాలు
## రూ. 18 వేల కోట్ల నష్టం
### తప్పుచేసిన వారిని వదలం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎక్సైజ్‌శాఖలో గుర్తింపులోకి రాని అక్రమాలు ఎక్కువగానే జరిగాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రంపై అసెంబ్లీలో మాట్లాడుతూ సిఎం తెలిపినట్లు రాష్ట్ర ఖజానాకు ఎక్సైజ్ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు.
తప్పుచేసిన వారిని వదిలేస్తే ప్రజాప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డామన్నారు. అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజనాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. రూ.20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలుగుతున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో దోపిడికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు. రాజకీయ నేతలు తప్పుచేస్తే శిక్షలు ఉండవా? అనే ఆలోచన సామాన్యుడికి కలుగకుండా చేయాలన్నారు. మద్యం వ్యసనం తగ్గించేలా డీ- అడిక్షన్ సెంటర్లుకు బడ్జెట్ కేటాయించాలన్నారు.
ఎక్సైజ్‌పై శ్వేత పత్రంపై సభలో ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణ రాజు, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుల మాట్లా డుతూ గత ప్రభుత్వం అమ్మిన లిక్కరుతాగి ఎందరో మరణించారని, కొందరికి కిడ్నీలు దెబ్బతిన్నాయని, ఇందుకు బాధ్యులపైన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.

## 'లిక్కర్ అరాచకం'పై సిఐడి
# విచారణ జరిపిస్తా



- గత ప్రభుత్వ మద్యం పాలసీలో ఎన్నో అక్రమాలు
- శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు
- అక్రమ అమ్మకాలద్వారా రూ. 3వేల కోట్లు పైగా నష్టం
- దీనిపై అవసరమైతే ఇడికికూడా సిఫారసు చేస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో గత ప్రభుత్వ అరాచక, దోపిడి విధానాలకు పరాకాష్ట ఆనాటి మద్యం పాలసీ అని సిఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నాం తరువాత ఎక్సైజ్‌శాఖపై సిఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారు. ఆయా అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బుద్దున్నవాడెవ్వడు గత ప్రభుత్వం మాదిరిగా మద్యం పాలసీని అమలు చేయరన్నారు. ఎంతగా మద్యం మాటున గత ప్రభుత్వం దోచుకుందో, ఎందరి ప్రాణాలను చవకబారు బ్రాండులతో తీసిందో అర్ధమవుతుందన్నారు. రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలపై సిఐడితో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ అంశంలో లోతైన విచారణ తరువాత అవసరమైతే ఇడికి సిఫార్సు చేస్తామని స్పష్టం చేసారు.
నేరస్తులు రాజకీయాల్లో ఉంటే జరిగే అనర్ధం ఎక్కువన్నారు. రాజకీయాలే నేరాలమయంగా మారుతాయన్నారు. నేరస్తుడే రాజకీయనేత, సిఎంగా ఉంటే ఎంతటి ప్రమాదకర పరిస్థితులుంటాయో గత అయిదేళ్లలో స్వయంగా చూసామన్నారు, గత ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై మేము మొత్తం ఏడు శ్వేత పత్రాలు విడుదల చేయాలనుకున్నామని పునరుద్ఘాటించారు, వీటిలో ఇప్పటికి నాలుగు విడుదల చేసామన్నారు. నేడు అసెంబ్లీలో విడుదల చేస్తున్న మద్యంపై శ్వేత పత్రంలో అన్ని నిజాలను పొందుపరిచామన్నారు. మద్యపాన నిషేదం, లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి అన్నింటిని మరిచారన్నారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలన్నారు. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చిస్తే ధరలు విపరీతంగా పెంచారన్నారు. అయినప్పటికి మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయిందన్నారు. ఎందుకు ఎపిలో భారీ ధరలు పెంచినా, వినియోగం పెరిగినా మద్యంపై ఆదాయం తగ్గిందో అర్ధం చేసుకోవాలన్నారు. ఎందుకని ఆలోచిస్తే పెరిగిన ఆదాయం వైకాంగ్రెస్‌పార్టీనేతల జేబుల్లోకి వెళ్లిందన్నారు. దేశంలో ఎక్కడైనా దొరికే లిక్కరు ఎపిలో లభ్యం కాలేదు. అయిదు టాప్ బ్రాండ్లు తరిమేసారు. చెల్లింపులో ఆలస్యం చేయడం, ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో ఆ కంపెనీలను వేదించుకు తిన్నారు. లోకల్ బ్రాండ్లు తీసుకుని వచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవీ అమ్మితే అవే తాగి పరిస్థితికి మద్యం తాగేవారిని తీసుకుని వచ్చారు.
మద్యం అనేది ఒక వ్యసనం, పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా మార్చి జగన్ దోచుకున్నాడన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దాంతో ఆయా శాఖలను >>2

## మత్స్యకారుల కోసం జీవో 217 రద్దు
### -మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జులై 24, ప్రభాత వార్త ప్రతినిధి:** మత్స్యకారులకు ఉరి తాడులా మారిన జీవో 217 ను రద్దు చేస్తున్న నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా శాసన సభ్యులు వనమూడి వెంకటేశ్వర రావు అడిగిన ప్రశ్నలకు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధాన మిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులపై ఆధార పడి జీవిస్తున్న అనేక మందిలో మత్స్యకారులు ప్రధానమని, అటువంటి మత్స్యకారులను గత వైఎస్సార్సీ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయాలతో ఇబ్బందులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల మెడకు ఉరి తాడు వేసిన జగన్ రెడ్డి తెచ్చిన జీవో 217ని రద్దుచేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. శాసన సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ గత ప్రభుత్వంలో మత్స్యకారులను ఏ విధంగా ఇబ్బందులు పెట్టారో వివరించి మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేసారు.

## ఎపి రైల్వేలకు
# రూ. 9151 కోట్లు
### రాష్ట్రంలో 100 శాతం విద్యుదీకరణ పూర్తి: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



**గుంతకల్లు రైల్వే, జులై 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2024-25 వార్షిక బడ్జెట్‌లో గరిష్ట స్థాయిలో రూ.9,151 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో న్యూ ఢిల్లీ నుంచి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సికింద్రాబాద్ నుంచి జీఎం అరుణ్ కుమార్ జైన్‌లతోపాటు డిఆర్ఎం విజయకుమార్, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యు దీకరణ పనులు వందశాతం పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్రంలో నూతన రైలు మార్గాల నిర్మాణానికి రూ.73,743 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. భద్రతా చర్యలలోభాగంగా 743ఆర్ఒబి, ఆర్‌యుబి వంతెనలను పూర్తి చేశామన్నారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని, అనకాపల్లి, అనంతపురం, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం, బొబ్బిలి, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కంభం, ధర్మవరం, డోన్, దొనకొండ, దువ్వాడ, యలమంచిలి, ఏలూరు, గిద్దలూరు, గుత్తి, గుడివాడ, గూడూరు, గుణదల, గుంటూరు, హిందూపురం, ఇచ్ఛాపురం, కదిరి, కాకినాడ, కొత్తవలస, కుప్పం, కర్నూలు, మాచెర్ల, మచిలీపట్నం, మదనపల్లె, మంగళగిరి, మంత్రాలయం, మార్కాపురం, నడికూడి, నంద్యాల, నర్సాపూర్, నరసారావుపేట, నౌపాడా, నెల్లూరు, నిడదవోలు, ఒంగోలు, పాకాల, పలస, పార్వతీపురం, పిడుగురాళ్ల, పీలేరు, రాజమండ్రి, రాజంపేట, రాయనపాడు, రేణిగుంట, రేపల్లె సామర్లకోట, సత్తెనపల్లి, సత్యసాయి ప్రశాంతి నిలయం, సింహాచలం, సింగరాయకొండ, శ్రీకాళహస్తి, శ్రీకాకుళం, సుల్లూరు పేట, తాడేపల్లిగూడం, తాడిపత్రి, తెనాలి, తిరుపతి, తుని, విజయవాడ, వినుకొండ, విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్‌లను అత్యాధునిక సదుపాయాలతో పునర్ నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.

## జగన్ చరిత్ర ప్రజలకు తెలుసు
### -హోంమంత్రి అనిత



**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మాజీ సిఎం జగన్ తమ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఆయన చరిత్ర జనం మరిచిపోలేదన్నారు. అందుకే అధికారం నుంచి దించేసారన్నారు. ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ ధర్నాపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర అనిత మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు ఉంటాయన్నారు. ఎటువంటి సిద్ధాంతాలు వైఎస్సార్సీకి లేవన్నారు. వైఎస్సార్సీ అబద్ధపు, ప్రచారాలు నంగనాచి కబుర్లు చెప్పడమే వచ్చునన్నారు. అదే తమ సిద్ధాంతమని ఆ పార్టీ భావనన్నారు. వై నాట్ 175 అని కబుర్లు చెప్పి 11 సీట్లకు పరిమితమైంది వైఎస్సార్సీ అని ఆరోపించారు. రాష్ట్రంలో మొహం చెల్లడం లేదు. ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వకుండా మిడిసి పడ్డారు. రాజకీయాలకు సంబంధం లేని వినుకొండ హత్యను రాజకీయం చేస్తున్నారు. ఢిల్లీలో >>2



బుధవారం ఢిల్లీలో జగన్ ధర్నాకు మద్దతు ప్రకటిస్తూ ప్రసంగిస్తున్న అఖిలేష్ యాదవ్

## రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితిపై
# ఢిల్లీలో జగన్ ధర్నా
### కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్
### మద్దతు పలికిన అఖిలేష్ యాదవ్, శివసేన, అన్నా డిఎంకె పార్టీలు

**విజయవాడ.మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో దాడులు, హింసాత్మక ఘటనలపై ఢిలీలో జంతర్‌మంతర్ దగ్గర ఎపి మాజీ సిఎం జగన్, ఆయన పార్టీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సమాజ్‌వాదిపార్టీ,. శివసేన, ఎఐడిఎంకే పార్టీల ఎంపీలు మద్దతును ఇచ్చారు. వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలపై దాడులు, పలువురి హత్యచేసిన అంశాలు, వేధింపులపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక బృందం పర్యటించి విచారణ చేయాలని ఈసందర్భంగా జగన్ డిమాండ్ చేసారు. వైఎస్సార్సీ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై >>2



బుధవారం కఠ్మాండు విమానాశ్రయంలో కూలిపోయిన విమానం దృశ్యం

## టేకాఫ్ అవుతుండగా
# కూలిన విమానం
### 18 మంది దుర్మరణం, పైలట్‌కు తీవ్ర గాయాలు
### నేపాల్ ఎయిర్‌పోర్టులో ఘటన

**కఠ్మాండు, జులై24:** నేపాల్‌లో ఓ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. శౌర్య ఎయిర్‌లైన్స్‌కుచెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ప్రమాద వశాత్తు కూలిపోయింది. రాజధాని నగరం కఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కఠ్మాండు నుంచి బల్దేరిన బోంబార్డియార్ సిఆర్ జె 200 విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిపోయింది. దీంతో మంటలు చెలరేగి విమానం దగ్ధమైంది. ప్రమాద సమయంలో విమానం సిబ్బందితో సహా 19 మంది ఉన్నారు. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా పైలట్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. గాయపడిన పైలట్‌ను విమానంనుంచి బయటకి తీసి ఆసుపత్రికి తరలించారు. రన్‌వే నుంచి విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. హిమాలయ పర్వతాల మధ్య ప్రకృతి అందాల్లో ఉండే నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కఠ్మాండులోని త్రిభువన్ >>2

## ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు,
# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ
### బిల్లులు ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** లాండ్‌టైటింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా పౌరుల ఆస్తిమొత్తం దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. శాసన సభలో లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ లాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ బిల్లులను ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించింది. లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చర్చను ప్రారంభించారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. గోర్లంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రశాంతిరెడ్డి, ఏలూరి సాంబశివరావు, గద్దెరామ్మోహనరావు తదితర శాసన సభ్యులు మాట్లాడిన అనంతరం రెండు బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు. అంతకు ముందు సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు కోసం రెవెన్యూ మంత్రి బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టాన్ని చూస్తే చాలా భయంకరమైన చట్టం. ఏమాత్రంకూడా ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకురావడం >>2

# సామాన్యులకూ 'సంతోష దర్శనం'!
### మెరుగైన సౌకర్యాలతో తిరుమలలో ప్రత్యేక ఏర్పాట్లు
### ఆఫ్‌లైన్‌లో మరింతగా ఉచిత దర్శనం టోకెన్లు
### సమస్యను పరిష్కరించే ప్రక్షాళనలో ఇఒ శ్యామలరావు



**పి.పద్మనాభమ్ / తిరుమల**

"ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా... గోవింద" అంటూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇష్టదైవం వడ్డీకాసులవాని క్షణకాలదర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేస్తోంది. ఆ దిశగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిరోజూ ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను మరిన్ని జారీచేసేలా టిటిడి కసరత్తు మొదలైంది. ప్రస్తుతం వారంలో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 1.05లక్షలు జారీ చేస్తుండగా, ఈ సంఖ్యను పెంచి 1.47లక్షల టోకెన్లు జారీ చేస్తున్నారు. రానున్న రోజుల్లో అవసరమైతే ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు పెంచేందుకు యోచిస్తున్నారు.
కాలినడకన తిరుమలకు చేరుకునే వారికి దివ్యదర్శనం టోకెన్లు రోజుకు 15వేల వరకుజారీ అవుతున్నాయి. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించ దంలో ఇఒగా నెలరోజుల అనుభవంతో శ్యామలరావు >>2

## మరో 5 రోజులు భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,జులై 24:** తూర్పుమధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అల్పపీడన ప్రాంతం పెరుగుతుండటంతో వాతావరణంలో శరవేగంగా మార్పులు నెలకొంటున్నాయి. దక్షిణ గుజరాత్; కేరళ కోస్తా ప్రాంతాల్లో కూడా వతావరణంలో మార్పుల కారణంగా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనాలున్నాయి. ఉరుములు మెరుపులతోకూడిన వర్షాలు పశ్చిమ, మధ్య, దక్షిణ భారత్‌ప్రాంతంలో వచ్చే ఐదురోజులపాటు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. ఇక గుజరాత్‌తోపాటు కొంకణ్‌గోవా, మధ్యప్రదేశ్‌లలో 24వ తేదీ వర్షాలు విస్తారంగా కురిసాయని తెలిపింది. జులై 25,26 తేదీల్లో మధ్యప్రదేశ్, గుజరాత్‌రాష్ట్రాల్లో భారీ వర్షాలుంటాయి. 25నుంచి 28 తేదీ వరకూ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలోను, కేరళ మాహే ప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని వెల్లడించింది. ఇక హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్, హర్యానా ఛండీఘర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాల్లో ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనావేసింది. అలాగే జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పశ్చిమ రాజస్థాన్‌లలో వచ్చే ఐదురోజులపాటు భారీ వర్షాలుంటాయని వెల్లడించింది.
వాతావరణ ప్రతికూల ఫలితాలప్రభావంగా ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, తూర్పురాజస్థాన్‌లలో బుధవారం భారీ వర్షాలు కురిసాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్‌లలో ఈనెల 24 నుంచి 28 తేదీవరకూ పశ్చిమ ఉత్తరప్రదేశ్, జమ్ములోకూడా భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రానున్న 24 గంటల్లో పంజాబ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీల్లో కూడా వర్షాలు ఎక్కువ కురిసే అవకాశం ఉంది.




కేంద్ర బడ్జెట్‌లో వివక్ష పట్ల నిరసనగా పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శన జరిపిన సోనియా, రాహుల్ తదితరులు

## మంత్రులను మాయ చేసేలా
# అధికారుల సమాచారం
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి!

**విజయవాడ,జులై 24,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారుల తీరు మీద రాష్ట్ర అసెంబ్లీ లాబీల్లో చర్చ కొనసాగింది. మంత్రులను మాయ చేసేలా సమాచారం ఇస్తున్నారని అధికారులపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వడం లేదని మంత్రులు వాపోతున్నారు. ఇక గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపుపై అధికారులు ఇచ్చిన సమాచారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాల్లేకుండా అవును కాదు ఉత్పన్నం కాదనే రీతిలో అధికారులు సమాధానమివ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పొడి పొడిగానే సమాధానాలు చెప్పాలనే నిబంధన ఏమైనా ఉందా అని అధికారులను ఉప ముఖ్యమంత్రి అడిగారు. ఇక, అనుబంధ పత్రాల్లో కాకుండా సభ్యులకు ఇచ్చే సమాధానంలోనే వివరాలు ఉంచేలా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు పైనా అధికారుల సమాచారంపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. గత ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎంత మాత్రం మళ్లించలేదని సదరు అధికారులు సమాచారమిచ్చారు. అధికారుల సమాచారానికి భిన్నంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సభలో సమాధానం ఇచ్చారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు విషయంలో పూర్తి స్థాయి సమాచారం లేదని మంత్రి డోలా పేర్కొన్నాడు. సబ్ ప్లాన్ నిధుల మళ్లింపుపై పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు మంత్రి డోలా ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిస్థితిపై సమగ్రంగా చర్చించి చర్యలు తీసుకోవాలనే రీతిలో ఆయన వ్యాఖ్యానించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాచారం సేకరించి,మంత్రుల దృష్టిలో పెట్టి వివరణ ఇవ్వాల్సి ఉంటుందనే అభిప్రాయం పలువురు మంత్రులు వ్యక్తం చేసారు.

## ప్రజలకు తెలుసు

>> జంతర్ మంతర్ దగ్గర తుగ్లక్ రెడ్డి ధర్నా చేపట్టారు అని విమర్శించారు. జగన్ నిద్రలో కూడా రెడ్‌బుక్‌ను తలచుకుంటున్నాడు. జగన్‌కు పెట్టుబడులు తీసుకురావడం చేత కాలేదు అని హోంమంత్రి అనిత అన్నారు. ఇక పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టడానికి జగన్‌కు మొహం చెల్లడంలేదు అని మంత్రి అనిత తెలిపారు. సిఎం చంద్రబాబు పెట్టుబడులు తెస్తుంటే అడ్డుకోవడానికి జగన్ ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నాడు జగన్ ఢిల్లీలో పెట్టిన ఎగ్జిబిషన్‌లో బాబాయ్ హత్య కేసు, తోటా చంద్రయ్య హత్య కేసుల ఫోటోలు కూడా పెట్టాలి అని డిమాండ్ చేశారు.

# సిఐడి విచారణ

>>దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు.సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చూడటంతో పాటు డీఆడిక్షన్ సెంటర్లును ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పకుండా ఉంటుందన్నారు. మంత్రులు అంతా వారి శాఖల్లోని అవకతవకల్ని బయటకు తీయాలని చంద్రబాబు సూచించారు. మద్యం అమ్మకాల్లో ఇల్లీగల్ కలెక్షన్లు ద్వారానే మొత్తం రూ.3వేల కోట్లుకుపైగా నష్టం జరిగిందన్నారు.

రూ.లక్ష కోట్లు మద్యం అమ్మకాలు జరిగితే కేవలం రూ.630కోట్లు మాత్రమే డిజిటల్ అమ్మకాలు జరిగా యన్నారు.నాసిరకం మద్యం ద్వారా కిడ్ని వ్యాధులు 54శాతం, లివరు వ్యాధుల 52శాతం పెరిగాయన్నారు.మద్యం నిషేదిస్తామ న్నారు. మద్యం ఆదాయం తాకట్టు పెట్టారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మద్యం కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.

# 'సంతోష దర్శనం'!

>>తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడంలో సఫలీకృతులయ్యారు. నామమాత్రంగా అందించే అన్నప్రసాదాల నాణ్యతను పూర్తిగా మార్పుచేశారు.భక్తులు సంతోషంగా,తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు. నూతన ఒరవడితో తీసుకువచ్చిన మార్పులతో నాణ్యతతో ఉన్న అన్నప్రసాదాలు అందేలా ఆయన తొలి అడుగు విజయవంతం కావడంతో,ప్రస్తుతం స్వామివారి దర్శనాలుసామాన్యభక్తులకు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలని ఆయన యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. ధార్మికసంస్థ, ప్రసిద్ధ హిందూ దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో నెలరోజుల అనుభవం ఉన్న టిటిడి ఇఒ శ్యామలరావుకు జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమ, సీనియర్ అధికారులు అన్ని విధాలా సహకారం అందించడంతో ఆయన మదిలో ఉన్న సామాన్యభక్తుల సంతోష దర్శనం నిజమయ్యే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయనేది అటు భక్తుల్లో ఇటు టిటిడి ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతున్న విశ్వాసం. తననెలరోజుల పాలనపై తిరుమలలో మీడియాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా సమావేశం నిర్వహించారు. ఆయన చేపట్టిన నూతన కార్యాచరణ వెల్లడించడమేగాక మీడియా ప్రతినిధుల నుండి అభిప్రాయాలు,సూచనలు తీసుకున్నారు. రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు, సూచనలతో తిరుమలలో ప్రక్షాళన చేపట్టేదిశగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. క్యూలైన్లలో పారిశుధ్య నిర్వహణ,భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు ముగ్గురు ఎఇఒ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నా రోజుకు సరాసరి 75వేలమంది వరకు భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. అయితే ఈ సంఖ్యను పెంచేందుకు వీలుగా పలురకాలుగా తిరుమలకు చేరుకున్నభక్తులు క్యూలైన్లలో వేచిఉండే సమయం తగ్గించేందుకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆఫ్‌లైన్‌లో రోజువారీగా జారీచేసే అపరిమిత బ్రేక్ టిక్కెట్లను రోజుకు వెయ్యి టిక్కెట్లకు పరిమితం చేశారు. ఇందులో 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో, తిరుమలలోని జెఇఒ కార్యాలయంలోని కౌంటర్లలో 900 టిక్కెట్లు ముందువచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంకా సామాన్యభక్తులకు మరింత త్వరగా దర్శనం కల్పించేందుకు ముందు ముందు ప్రణాళికలు మరింతగా రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయనపనితీరు మారింది. సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తాననేది ఆయన చేస్తున్న మార్పుల్లో ఒక భాగం.జూన్ 16వతేదీ బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు నెలరోజుల వ్యవధిలో ఎంతవరకు స్వామివారిని దర్శించుకున్నామనేది ముఖ్యంకాదని, క్షణకాలం పాటు మనల్ని భగవంతుడు చూస్తున్నాడనేది భక్తులు తెలుసుకునేలా ఆలయంలోపల విధానం అమలుచేస్తున్నానన్నారు. తిరుమలలో ప్రక్షాళనతో బాటు సామాన్యభక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించగలమనేది ఇఒగా ఆయన మదిలో ఉన్న అంశం. రోజువారీగా సరాసరి 90వేలమంది భక్తులకు దర్శనమ్ చేయించాలనుకోవడం, అందుకు తగ్గట్లు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు పరిమితం చేయడం కోసం శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల జోలికెళ్ళేందుకు కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తుండటం, ఎన్ని లేఖలు నెలవారీగా పంపుతున్నారనే దానిపై అధ్యయనం చేయనున్నారనేది విశ్వసనీయ సమాచారం.



బుధవారం కురిసిన భారీ వర్షానికి ఢిల్లీ జలమయమైన దృశ్యం

## ఒకరాష్ట్రం పేరు చెప్పకపోతే వివక్ష చూపినట్లేనా?
### విపక్షాల నిరసనలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 24:** విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం వివక్షచూపించిందన్న ఇండియా కూటమి తీవ్ర విమర్శలపైఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా వెలుపల కూడా ఇండియా కూటమి వ్యక్తంచేసిన నిరసనలపై ఆమె స్పందిస్తూ బడ్జెట్‌ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాలపేర్లను చెప్పలేమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్‌లో దేశంలోనిఅన్ని రాష్ట్రాల పేర్లనుప్రస్తావించే అవకాశం రాదని, మహారాష్ట్రలోని వందవన్‌లో పోర్టు ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయించిందని కానీ నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరు చెప్పలేదని, అలాగని తమను విస్మరించారని ఆరాష్ట్రం భావిస్తోందా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో ఒకరాష్ట్రం పేరు ప్రస్తావించనంతమాత్రాన కేంద్రంనుంచి వారికి నిధులు వెళ్లవన్నది అసత్యమన్నారు. విపక్షాలది దారుణమైన ఆరోపణ అని తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి కుట్రలుచేస్తున్నాయని నిర్మలసీతారామన్ దుయ్యబట్టారు. ఆమె సమాధానంపై విపక్షాలు సభలో అసంతృప్తి వ్యక్తంచేసాయి. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ సభనుంచి వాకౌట్‌చేసాయి.
ఈ సందర్భంగా రాజ్యసభలోప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని దీన్ని మేం తీవ్రగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిపై నిరసన తెలియజేస్తామని అన్నారు. ఇక సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్‌ప్రాంగణంలో ఇండియా కూటమి నేతలు బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ఎంపి అఖిలేష్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతుధరపై చట్టబద్ధత కల్పించాలని ఎంతోకాలంగా డిమాండ్‌చేస్తున్నామని కానీ ఈ బడ్జెట్‌లో కేంద్రం తమ మిత్రపక్షాలకు మాత్రమే మద్దతు ధర ఇచ్చిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

>> చాలా సమస్యలకు దోహదం చేసింది. ఎన్నో రోజులుగా లాయర్స్ అయితే ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికీ అధ్యక్షా..రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. నా కుప్పం నియోజకవర్గంలో నేచేస్తే ఎప్పుడూ నాకొక్క కంప్లైంట్ కూడా రాలేదు. 40 ఏళ్ల నుంచి నేను అక్కడ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిన్న చిన్న మీటింగ్‌లు పెట్టి మాట్లాడేటప్పుడు ఏదైతే 22ఎ ఎవరికైనా భూమి ఉంటే దాని పక్కన 22ఎ అని వేసేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది. అక్కడ నుంచి ఎవరైతే సెటిల్‌మెంట్ చేసుకోవాలని అనుకుంటారో వీళ్లందరూ రావడం నెగోసియేషన్స్ మొదలుపెడతారు. లేకపోతే ఇది గవర్న్‌మెంట్ భూమి అవుతుంది. మనం కనుక ఒప్పుకుంటే వాళ్లు ఒప్పుకుంటే దాన్ని ఆటోమేటిక్‌గా మళ్లీ ప్రైవేట్ భూమి కింద సెటిల్‌మెంట్ చేసుకునే పరిస్థితికి వచ్చారు.అధ్యక్షా టెక్నాలజీ కూడా చాలా ప్రమాదం, నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం, రికార్డులు మార్చేయడం చాలా ఈజీగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు దానికి తోడు మీరు చేస్తే అధ్యక్షా ఇటీవల కాలంలో ఇవన్నీ తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. మా తాత, మా ముత్తాత ఇచ్చిన భూములు ఇప్పుడు కూడా మాకు కుటుంబం నుంచి వస్తుంటాయి. అలాంటి భూమిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకుంటాం. రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫోటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం. అయితే ఇటీవల భూసర్వే అని కూడా అన్నారు. ఈ భూసర్వే కూడా మొత్తం సెటిల్‌మెంట్ చేస్తామనే ఉద్దేశంతో చేసి డబ్బులైతే ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ వివాదాలు పెంచారు. కానీ ఎక్కడా వివాదాలు తగ్గించే పరిస్థితి లేదు. దానిపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. హోల్డ్ చేశాం, స్టే చేశాం ఇవనీన క్షుణ్ణంగా స్టడీ చేసిన తర్వాతనే చేస్తామని చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. ఈ చట్టంవల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. ప్రజల ఆస్తులను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 593832
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
05765 09917 17816 29397 33010
57654 61991 75257 79726 96551
4th Prize Rs.200/-
0877 2414 3873 3976 4706
5061 5097 5464 8522 9136
5th Prize Rs.100/-
0446 4067 4457 4766 5393
7378 8750 9161 9507 9547
6th Prize Rs.50/-
0050 2685 4183 5597 7070 8822
0179 2893 4213 5725 7147 8838
0221 2913 4280 5769 7355 8870
0758 2961 4366 5838 7422 8943
0914 2966 4460 5931 7569 9003
1107 3101 4711 5966 7570 9097
1123 3133 4767 5994 7639 9192
1481 3209 4789 6037 7650 9265
1549 3230 4799 6157 7800 9269
1737 3375 4831 6199 8005 9277
1936 3412 4999 6299 8057 9386
1989 3513 5051 6456 8279 9586
2005 3621 5115 6564 8342 9754
2236 3665 5279 6573 8411 9756
2309 3779 5412 6609 8449 9967
2544 3931 5449 6707 8685
2614 4055 5476 6967 8688

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 005171
2nd Prize Rs.7000/- 66468
3rd Prize Rs.3500/-
17938 22656 26522 29241 39187
52069 66551 84573 88970 92123
4th Prize Rs.200/-
1260 2116 2396 3359 3409
6458 7183 8121 9109 9462
5th Prize Rs.100/-
1968 3160 3644 4070 6471
7609 7726 8155 9213 9936
6th Prize Rs.50/-
0049 1606 2950 4673 5971 7962
0055 1651 3005 4908 6014 8380
0069 1753 3036 4947 6064 8414
0176 1768 3206 4976 6194 8530
0206 1793 3244 4989 6417 8543
0383 1908 3718 4992 6454 8775
0403 1982 3766 5088 6523 8840
0435 2045 3843 5129 6541 9106
0778 2293 3882 5168 6579 9159
0844 2323 3945 5199 6740 9252
0848 2328 3991 5334 6829 9336
0850 2419 4266 5392 7122 9445
0918 2480 4469 5428 7135 9635
1123 2507 4551 5431 7572 9667
1315 2586 4561 5464 7659 9686
1355 2618 4657 5547 7867
1357 2628 4665 5932 7933

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 513541
2nd Prize Rs.7000/- 26299
3rd Prize Rs.3500/-
03549 09560 12980 20851 27958
36577 63971 75896 94294 98209
4th Prize Rs.200/-
3047 3557 4579 4961 6388
7216 7259 8909 8956 9788
5th Prize Rs.100/-
0094 0256 1135 1404 3326
6072 7175 8384 9208 9550
6th Prize Rs.50/-
0088 1280 2376 3887 5714 8355
0280 1415 2559 3900 5895 8366
0291 1504 2699 4201 6121 8439
0311 1608 2724 4202 6158 8623
0354 1631 2852 4256 6227 8907
0509 1723 2885 4390 6457 8925
0526 1766 3033 4419 6546 8928
0589 1793 3142 4552 6724 9148
0627 1867 3170 4863 7105 9521
0765 1886 3196 4914 7334 9569
0900 1897 3223 5038 7515 9585
1012 2105 3264 5097 7558 9714
1042 2181 3538 5312 7714 9870
1089 2264 3603 5476 7742 9886
1099 2266 3682 5499 7764 9914
1244 2345 3732 5588 7918
1255 2352 3744 5659 8009

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 376819
2nd Prize Rs.7000/- 53394
3rd Prize Rs.3500/-
02825 36115 37744 38039 41701
54064 59107 62170 72880 94318
4th Prize Rs.200/-
1043 1735 3523 4707 6872
8389 9225 9246 9407 9777
5th Prize Rs.100/-
0296 1393 4715 4940 5584
6171 6782 6997 9435 9691
6th Prize Rs.50/-
0033 1023 2727 4449 6525 8374
0175 1085 2781 4550 6613 8492
0248 1101 2893 4841 6633 8561
0276 1117 2900 4913 6758 8655
0295 1148 2902 5364 6827 8804
0333 1260 2991 5435 7051 8985
0507 1373 3070 5605 7060 9417
0550 1423 3236 5745 7065 9440
0561 1476 3298 5956 7183 9453
0671 1521 3513 5982 7394 9507
0757 1541 3669 6037 7454 9525
0794 1791 3952 6065 7596 9593
0811 1994 4190 6162 7599 9820
0872 2077 4286 6214 8037 9848
0881 2503 4325 6362 8038 9986
0946 2536 4404 6435 8158
1009 2647 4443 6472 8284

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 185815
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
01563 03540 12609 12847 26005
57936 66992 69593 81086 90389
4th Prize Rs.200/-
1456 1916 3441 4668 6275
7586 8104 9283 9558 9803
5th Prize Rs.100/-
0670 3173 3454 5654 5782
7674 8095 8685 9016 9732
6th Prize Rs.50/-
0164 2135 3827 5313 7174 9019
0239 2138 3975 5604 7427 9091
0432 2156 4025 5873 7590 9155
0466 2311 4081 5990 7721 9353
0478 2387 4296 5995 7725 9379
0482 2627 4373 6101 8007 9396
0646 2675 4390 6153 8031 9426
0877 2694 4633 6195 8071 9529
0997 2780 4783 6539 8075 9598
1106 2795 4827 6636 8193 9763
1136 2849 4835 6645 8451 9883
1580 2912 4842 6665 8459 9933
1660 2944 4875 6745 8503 9939
1671 3291 4915 6781 8519 9955
1837 3300 5200 6786 8768 9962
1884 3359 5223 6848 8835
1946 3600 5240 7010 8987

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 588233
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
03101 22437 23445 43969 67769
72985 78117 78235 79632 85099
4th Prize Rs.200/-
0595 3002 4370 5318 5610
6782 8574 8823 9540 9687
5th Prize Rs.100/-
0676 0825 2013 2487 2497
2835 3414 5874 6655 8980
6th Prize Rs.50/-
0104 1896 3859 5274 6399 8385
0167 1941 3903 5368 6613 8484
0200 1961 3950 5423 6647 8655
0252 2078 3968 5444 6804 8717
0493 2079 3972 5490 6886 8976
0522 2105 3997 5524 6915 9065
0713 2148 3998 5653 7024 9183
0750 2212 4309 5796 7051 9272
0762 2239 4402 5866 7131 9363
0766 2285 4716 5899 7310 9545
1126 2343 4837 6061 7424 9570
1146 2620 4889 6121 7758 9571
1269 2643 4953 6173 7860 9881
1403 2645 5038 6179 8057 9978
1442 3739 5090 6180 8089 9993
1688 3814 5155 6236 8303
1714 3851 5157 6383 8362

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 643912
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
01066 04685 16708 24789 38573
64103 66676 66996 71046 88525
4th Prize Rs.200/-
0093 2343 4670 5917 6212
6627 7000 7735 8461 9173
5th Prize Rs.100/-
0657 1011 1578 2678 2830
3299 6420 7102 7893 8682
6th Prize Rs.50/-
0448 2134 4323 6110 8090 9209
0643 2194 4374 6247 8141 9271
0716 2206 4427 6253 8199 9272
0932 3264 4454 6271 8205 9295
1147 3344 4482 6291 8217 9297
1293 3427 4495 6554 8327 9333
1341 3482 4586 6878 8373 9343
1372 3773 4846 7045 8427 9353
1388 3802 5063 7053 8646 9378
1728 3825 5262 7347 8888 9456
1733 3905 5321 7430 8949 9561
1765 3918 5580 7467 8968 9686
1776 3938 5590 7505 9000 9755
1804 4029 5634 7559 9019 9831
1905 4118 5641 7599 9040 9962
1930 4163 5975 7756 9189
1931 4252 6014 7868 9204

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 756429
2nd Prize Rs.7000/- 46718
3rd Prize Rs.3500/-
06688 19826 28240 29420 36078
42602 68947 84822 86956 93355
4th Prize Rs.200/-
0165 2766 5688 6206 6354
7156 7343 8913 9355 9680
5th Prize Rs.100/-
1617 1771 2861 3302 3390
4731 6077 8588 9002 9626
6th Prize Rs.50/-
0309 1443 3083 5102 6645 8392
0343 1629 3106 5299 6704 8473
0389 1698 3168 5472 6744 8546
0410 1740 3512 5483 6912 8667
0481 1935 3516 5536 6955 8678
0572 2018 3580 5561 6980 8750
0666 2290 3638 5669 7200 8852
0756 2362 4157 5709 7285 9086
0769 2708 4194 5713 7591 9143
0891 2735 4209 5892 7607 9294
1006 2768 4238 5929 7718 9506
1071 2827 4343 5995 7722 9583
1137 2842 4356 5998 7819 9707
1168 2847 4364 6014 7829 9711
1271 2862 4531 6147 7849 9894
1286 2904 4705 6528 7863
1442 2946 5034 6640 8153

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 187708
2nd Prize Rs.7000/- 32563
3rd Prize Rs.3500/-
19191 19434 21150 21415 43354
43841 54727 65452 76736 98194
4th Prize Rs.200/-
0421 0564 1770 2005 2653
4351 6257 6733 8986 9878
5th Prize Rs.100/-
0871 1912 2584 4169 5242
7512 7633 8222 9266 9793
6th Prize Rs.50/-
0078 1533 3079 4954 6824 8645
0143 1719 3319 5175 6883 8688
0149 1859 3323 5245 6887 8927
0157 1958 3394 5405 7012 8930
0209 2059 3540 5586 7038 9103
0526 2254 3571 5588 7064 9184
0640 2335 3678 5748 7071 9267
0662 2360 3711 5898 7078 9307
0678 2366 3712 5921 7226 9309
0681 2461 3724 5998 7254 9397
0759 2577 4160 6093 7365 9418
0938 2684 4281 6116 7563 9433
0947 2808 4420 6279 7914 9724
1134 2887 4477 6334 8052 9730
1160 2896 4706 6479 8196 9823
1322 2926 4799 6721 8273
1425 2957 4931 6745 8324

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 929995
2nd Prize Rs.7000/- 53238
3rd Prize Rs.3500/-
18258 18682 29265 31309 42343
53799 75241 75573 86115 97221
4th Prize Rs.200/-
0062 2533 4396 4720 5004
5586 6570 8260 9305 9684
5th Prize Rs.100/-
1636 2666 2800 2968 3332
3900 6760 8138 8989 9588
6th Prize Rs.50/-
0090 1460 2739 3979 6380 8061
0112 1530 2879 4171 6507 8114
0158 1566 3033 4228 6529 8154
0465 1877 3055 4364 6714 8296
0595 1929 3067 4691 6785 8362
0826 2173 3070 4717 6829 8619
0849 2268 3158 4823 6902 8702
1003 2274 3312 4923 6926 8974
1008 2321 3317 5055 6936 9211
1047 2363 3345 5098 7160 9236
1083 2539 3488 5261 7357 9297
1093 2586 3643 5346 7517 9441
1104 2592 3673 5389 7635 9520
1122 2634 3760 5488 7653 9754
1143 2654 3797 5580 7778 9850
1247 2672 3804 5991 7779
1317 2717 3890 6369 7990

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:24/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 558209
2nd Prize Rs.1000000/- 813104
3rd Prize Rs.7000/- 21377
4th Prize Rs.3500/-
01077 15599 25358 26669 41941
44526 46454 91223 91615 98502
5th Prize Rs.200/-
1234 2282 4473 5072 6336
6503 6943 7028 9511 9905
6th Prize Rs.100/-
1072 1099 1677 3800 4659
5084 5928 7936 8166 9014
7th Prize Rs.50/-
049 132 246 380 412
554 667 701 873 942
8st Prize Rs.100000/- 558209
9st Prize Rs. 50000/- 58209
10st Prize Rs. 30000/- 8209
11st Prize Rs. 1000/- 209
12st Prize Rs. 100/- 09
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 912169
2nd Prize Rs.1000000/- 455717
3rd Prize Rs.7000/- 88019
4th Prize Rs.3500/-
17480 18778 25684 26739 32903
52608 54550 56596 56804 65560
5th Prize Rs.200/-
0920 2200 3362 5063 5122
6446 8214 9363 9497 9850
6th Prize Rs.100/-
0112 1686 4671 5171 5246
6565 6877 7601 8040 8946
7th Prize Rs.50/-
042 167 237 350 429
505 603 765 892 961
8st Prize Rs.100000/- 912169
9st Prize Rs. 50000/- 12169
10st Prize Rs. 30000/- 2169
11st Prize Rs. 1000/- 169
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

## టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం

>> అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకు విమాన కుప్పకూలి, 18 మంది మృతిచెందారు. గత ఏడాది యతి ఎయిర్‌లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలీ 72 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం నేపాల్ చరిత్రలోనే మూడో అతి పెద్ద దుర్ఘటన. ఇక్కడ విమాన ప్రమాదాలకు భౌగోళిక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రన్‌వేలు నేపాల్‌లో ఉన్నాయి. ప్రమాదకరమైన రన్‌వేలపై విమానాల దింపడం నిపుణులైన పైలట్లకు కూడా చాలా కష్టం. మౌంట్ ఎవరెస్ట్‌కు వెళ్లేవారికి ఈ ఎయిర్‌పోర్టే చాలా కీలకం. సముద్రమట్టానికి చాలా ఎత్తులో పర్వతాల మధ్యలో ఈ ఎయిర్‌పోర్టు వుంటుంది. ఇక్కడ రన్‌వే చాలా చిన్నది. దీని పొడవు కేవలం 527 మీటర్లు మాత్రమే. ప్రపంచంలోనే 14 అత్యంత కఠిన పర్వతాల్లో 8 నేపాల్ లోనే ఉన్నాయి. వీటిల్లో ఎవరెస్ట్ కూడా ఒకటి. నేపాల్ పర్వత ప్రాంతం కావడంతో ఇక్కడ వాతావరణం చాలా వేగవతంగా మారిపోతుంది. దీనికి తోడు ఎయిర్‌పోర్టులు పర్వతాలపై సముద్రమట్టానికి ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ గాలి సాంద్రత తక్కువ వుంటుంది. దీంతో విమానాల ఇంజిన్ల సామర్థ్యం తగ్గిపోతుంది. హఠాత్తుగా వాతావరణం మారితే మార్గం కనిపించడం కష్టమైపోతుంది. దీనికి గాలి సాంద్రత తేడాలు కూడా తోడవడంతో ప్రయాణాన్ని కఠినంగా మార్చేస్తాయి. ఇక్కడ వాడే చాలా పాత విమానాల్లో వీటిని తట్టుకునే టెక్నాలజీలు లేవు. బ్రిటన్ వంటి దేశాలు దౌత్య కార్యాలయాలు నేపాల్ ప్రయాణించే తమ దేశస్తులకు ముందుస్తు సూచనలు కూడా జారీ చేస్తుంటారు. ఇక్కడ వాతావణం దెబ్బకు చిన్న విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతుంటాయి.

# ఢిల్లీలో జగన్ ధర్నా

>> దాడులు చేస్తున్నారని ఆరోపించారు., రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్‌ఏలుగా పోటీచేసిన అభ్యర్థులకు భద్రత కరువైందని రాశారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు.ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.27 ఐఎఎస్, 24 ఐపీఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు,490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు.2700మంది ప్రజలను బలవంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు. అదనంగా మరో 1050 హింసాత్మక ఘటనలు, దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు.వినుకొండలో రషీద్ హత్య అత్యంత దారుణమన్నారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఎజేన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారురాష్ట్రంలో అరాచక పాలన సాగుతొందని ఆరోపించారు.ఈ అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ప్రకటించారు.ఎవరైతే దాడులకు పాల్పడుతున్నారో వారిపై చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు అని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్ చూపిస్తున్నారు. ఇవాళ వారు అధికారంలోకి వచ్చారు మొన్న మేము అధికారంలో ఉన్నాము. రేపు మళ్లీ మేం అధికారంలోకి వస్తామన్నారు. మేము ఎప్పుడు దాడులను ప్రోత్సహించలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసాన్ని మేము ప్రోత్సహించలేదని ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో తమ పార్టీ నేతలు కార్యకర్తలపై జరిగిన దాడులు,ఇతర ఘటనలను ధర్నా శిబిరం వద్ద వైకాంగ్రెస్ పార్టీ ప్రదర్శించింది.జగన్ ధర్నా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగింది.

## వారం - వర్జ్యం

తేది : 25-07-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.1.59, పూర్వాభాద్ర సా.4.16
వర్జ్యం రా.1.09-2.38
దు.ఉ.10.12-11.04, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.20
సా.4.30-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమ ఫలిస్తుంది. కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే.

**కర్కాటకం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలుగుతాయి.ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** రుణ బాధల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

# ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించడం లేదు

## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉచిత గ్యాస్ సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు అని తేల్చి చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఏలు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, డాక్టర్ దాసరి సుధ,రేగం మత్యలింగంలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నాదెండ్ల లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. 2016 నుంచి 24 వరకు ప్రధాన మంత్రి ఉజ్వల యువజనం పథకం కింద కొంత మందికి ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎంయూఐ పథకం కింద మొదటి ఉచితి ఎల్పీజీ కనెక్షన్, సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నది అని చెప్పుకొచ్చారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా మా మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ గురించి త్వరలో నిర్ణయం తీసుకొని వివిధ శాఖలతో చర్చింది సభా ముఖంగా మరోసారి వివరాలు తెలియజేస్తాం అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇక రాష్ట్రంలో త్వరలోనే 674 కోట్ల రూపాయల ధాన్యం బకాయిలు రైతులకు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గతంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయకేంద్రాలుగా మార్చుతున్నాం. తూర్పుగోదావరి, కాకినాడలో రైతులకు హామీ ఇచ్చాము టార్పాలిన్ లను కార్పోరేషన్ నుంచి ఉచితంగా అందిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్క రైతుకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.

# ఆర్టీసి ఇడిపై బదలీ వేటు

**విజయవాడ.జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్య పరిష్కారంపై రవాణాశాఖ మంత్రి ఆదేశాలను ఖాతరు చేయని ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారిపై బదిలీ వేటు పడింది. సమస్య పరిష్కార విషయమై కడప జోన్ ఈడి గిడుగు వెంకటేశ్వరరావుకు మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మూడుసార్లు ఫోన్ చేశారు. ఈడీ లెక్క చేయకపోవడంతో ఆయన తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

విజయవాడ లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో ఈడీపై బదిలీ వేటు వేస్తూ రవాణాశాఖ ముఖ్యం కార్య దర్శి కాంతిలాల్ దండే ఆదేశాలు జారీ చేశారు.

# తిరుమల సమాచారం

## నాణ్యమైన బియ్యం సరఫరా చేయండి

### - అన్నప్రసాదాల రుచి పెంపుకు కృషి :ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో నిత్యం అక్షయపాత్రలా తయారు చేస్తున్న అన్నప్రసాదాలు మరింత రుచి పెంచేందుకు రైస్‌మిల్లర్లు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామల రావు కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రా లకు చెందిన రైస్‌మిల్లర్లు ఆ దిశగా బియ్యం సేకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో దోహదపడే అంశాలను ఇవ్వాలని సూచించారు. తద్వారా టెండర్లకు ఆహ్వానించే సమయంలో వాటిని చేర్చవచ్చని అన్నారు. అన్నం రుచిని పెంచేందుకు రైస్ మిల్లర్లు పలు సూచనలు చేశారు. బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో సమావేశంమందిరంలో టిటిడికి బియ్యం సరఫరా చేస్తున్న రైస్‌మిల్లర్లతో సమావేశ మయ్యారు. టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, ప్రత్యేక అధికారి కేటరింగ్ శాస్త్రి, ఈఈ ప్రొక్యూర్‌మెంట్ మురళీకృష్ణ, ఉభయ తెలుగురాష్ట్రాల రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంట పాత్రలు అత్యాధునికంగా ఏర్పాటు చేయాలని ఇఒ దృష్టికి తీసుకెళ్ళారు. అన్న ప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

# పెద్దిరెడ్డి ఆస్తులపై హైకోర్టులో మరో పిటిషన్

## - మదనపల్లి రికార్డుల దగ్ధం..ఈ కేసుకు లింకు - నిజానిజాలు తేలితే అనర్హత వేటు

**పుంగనూరు, జూలై 24 ప్రభాతవార్త :** మాజీ మంత్రి,వైసీపి కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలై బుధవారం విచారణ జరిగింది. వివరాలా ఉన్నాయి. ఇటీవల జరిగిన శాసనసభా ఎన్నికలలో పుంగనూరు నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. అయితే,ఈఎన్నికలలో పుంగ నూరు నుంచి పోటీచేసిన భారతచైతన్య యువజన పార్టీ అధినేత, ఆపార్టీ పుంగనూరు అభ ్యర్థిగా బోడే రామచంద్రయాదవ్ పోటీచేసి ఓటమి పొందారు. ఓడిపోయిన తరువాత ఆయన పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి అఫిడవిట్‌పై దృష్టికేంద్రీకరించారు. పెద్దిరెడ్డి తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపించని తన సతీమణి పేరిట ఉన్న 142 ఆస్తుల వివరాలను పకడ్బందీగా సేకరించారు. ఈమేరకు హైకోర్టులో బోడే రామచంద్రయాదవ్ తరఫున సీనియర్ న్యాయవాది ఉమేష్‌చంద్ర ఈనెల 4న పిటీషన్‌దాఖలు చేశారు. ఈనెల 18న ఈ పిటీషన్ రిజిస్ట్రేషన్ కాగా బుధవారం విచారణకు వచ్చింది. హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్ న్యాయమూర్తి శ్రీనివాస్ బుధవారం ఈకేసు విచారణ చేపట్టారు. ఈవిచారణకు ఇరుపక్షాల న్యాయవాదులతో పాటూ పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా హాజర య్యారు. బోడే రామచంద్రయాదవ్ పిటీషన్ తీవ్రతను గమనించి హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటీషన్ పరిశీలించిన తరువాత న్యాయమూర్తి, పెద్దిరెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లుగా వచ్చిన ఫిర్యాదుపై విచారణలో పెద్దిరెడ్డిపై ఓటమిపొందిన తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిని కూడా భాగస్వామి చేస్తూ విచారణ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మదనపల్లి ఆర్‌డివో కార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం విషయంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎన్నికల అఫిడవిట్ మరో విఘాతం కావచ్చు. గతంలో ఆయన 2019లో ఎన్నికయినపుడు కూడా అఫిడవిట్‌లో సంతకాలు చేయలేదని పేర్కొంటూ అప్పటి దేశం అభ్యర్థి ఎం. వెంకటరమణరాజు హైకోర్టులో పోరాడారు. చివరకు ఆయన రాజీ పడాల్సివచ్చింది. కాగా మొన్నటి ఎన్నికలలో పెద్దిరెడ్డి తన సతీమణి పేరిట ఉన్న,అఫిడవిట్‌లో చూపని 142 కీలక ఆస్తుల వివరాలను పూర్తి ఆధారాలతో, భూరికార్డులతో బోడే రామచంద్రయాదవ్ హైకోర్టుకు సమర్పించారు. అందరూ అనుకున్నట్లుగా పుంగనూరు పరిధిలోని 942ఎకరాల విషయంలోనే మదనపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో రికార్డులు దహనమయ్యాయని భావించడం కొంత వరకు నిజమే అయినా, అసలు విషయం ఇక్కడే ఉంది. బోడే రామచంద్రయాదవ్ హైకోర్టులో వేసిన పిటీషన్‌లోని 142 ఆస్తుల వివరాల మదనపల్లి సబ్‌కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయని తెలిసింది. ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి ఈనెల 18న నమోదైన కేసు తీవ్రత కారణంగానే మదనపల్లి రికార్డులు దగ్ధమయ్యాయని బోడే రామచంద్రయాదవ్ పేర్కొన్నారు.

# గత ప్రభుత్వం పోలవరాన్ని గోదాట్లో ముంచింది

### - మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు



**విజయవాడ.జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరాన్ని గత ప్రభుత్వం గోదాట్లో ముంచిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు, 2014 నుంచి 2019 వరకు పోలవరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు 34 సార్లు పర్యటించారు అన్నారు.ఆయన హయాంలో 72 శాతం పోలవరాన్ని పూర్తి చేశారు. కానీ 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని గోదాట్లో ముంచింది అని ఆరోపించారు. రివర్స్ ట్రెండింగ్ వల్ల 3500 కోట్ల రూపాయల అదనపు భారం పడింది అని విమర్శించారు. ఏజెన్సీలను మార్చొద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటే చెబుతున్నా అప్పటి ప్రభుత్వం పెడ చెవిన పెట్టి రివర్ టెండరింగ్ కి వెళ్ళింది. ఫలితంగానే పోలవరం నిర్మాణం ప్రమాదంలో పడింది అని మంత్రి రామానాయుడు తెలిపారు. ఇక నిర్మాణ ఏజెన్సీల పర్యవేక్షణ లేకపోవడంతో 2020లో వచ్చిన వరదలు పోలవరాన్ని ముంచేశాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో కేవలం రెండు శాతం మాత్రమే పోలవరం పనులు జరిగాయి టీడీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తే వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టును విధ్వంసం చేసింది. జలకళతో కళకళలాడే పులిచింతలలో నేడు అర టీఎంసీ కూడా నీరు లేని పరిస్థితికి వెళ్లింది. గుండ్లకమ్మ గేట్లు కూడా పెట్టలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పని చేసింది. నీటిపారుదల శాఖలో 18 వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయి. అవి చెల్లిస్తే తప్ప కొత్త పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రారు అని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# శ్రీవారి సన్నిధిలో విద్యాదీశతీర్థస్వామి



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా బుధవారం ఉదయం ఆలయం వద్దకు ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు.

విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజలను పక్కదోవ పట్టించడానికి జగన్ ఢిల్లీ డ్రామాలు

### - ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను ప్రక్కదోవ పట్టించడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు చేస్తూ నాటకాలకు తెర తీశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విమర్శించారు. మాజీ సిఎం వైఎస్ జగన్ ఢిల్లీలో చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయని దేశ రాజధాని ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ చేసిన ధర్నాను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తప్పుపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలపై గౌరవం లేదని ఎంపీ విమర్శించారు. రాష్ట్రానికి ఐదేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేదన్న విషయంను గుర్తించాలన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ నియంతృత్వ పోకడలతో నిరుపేద ప్రజలు ఐదేళ్ళ పాటు అష్టకష్టాలు పడ్డారన్నారు. ప్రస్తుతం ఢిల్లీకి వచ్చి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేదని ఆరోపించడం విడ్డూరంగా వుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం హోదాలో రాష్ట్రాభివృద్ధి కోసం ఢిల్లీలో ధర్నా చేసి వుంటే బాగుండేదన్నారు. రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ విషాదకర రీతిలో మృతి చెందినపుడు, డ్రైవర్ సుబ్రమణ్యంను డోర్ డెలవరీ చేసినపుడు అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ వున్నారని ఆయన నిలదీశారు.

# ప్రజాప్రభుత్వంతో స్వాతంత్ర్యం తెచ్చుకున్న రాష్ట్ర ప్రజలు

## - కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి.. చంద్రబాబు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదు!! - కుప్పంలో రెండో రోజు పర్యటనలో నారా భువనేశ్వరి



కుప్పం మండలంపైపాళ్యం గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 24 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో కష్టాలు పడిన రాష్ట్ర ప్రజలు ఓట్లేసి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం కుప్పం మండలం ఎన్. కొత్తపల్లి, నడిమూరు, పైపాళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గత ఎన్నికల్లో తెదేపాకు అత్యధిక మెజార్టీ వచ్చిన పైపాళ ్యం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదన్నారు. చంద్రబాబు తమ కుటుంబం కోసం ఆలోచించరని ఆయన ప్రజల మనిషి అని చివరి వరకు ప్రజల కోసమే కష్టపడతారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పాటు యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు సైతం కల్పించేలా సిఎం చంద్రబాబు పనిచేస్తారన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖలను ఖాళీ చేశారన్నారు. రాష్ట్రం అప్పులపాలయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదేళ్లు అన్ని విధాలా నష్టపోయారన్నారు. కల్తీమద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. తెదేపా కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేశారని పేర్కొన్నారు. పేదలకు కడుపునింపే అన్న క్యాంటీన్లను వైఎస్సార్సీ పాలనలో రద్దు చేశారన్నారు. మరలా సిఎం చంద్రబాబు నాయుడు ఆగస్టు 15న రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు తెరిపిస్తారన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పడుతున్న కష్టాలు తాను చూశానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలకు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తారని మహిళలకు అన్ని విధాలా రక్షణ కల్పిస్తారన్నారు. చంద్రబాబును 53 రోజులు వైఎస్సార్సీ ప్రభుత్వం జైల్లో నిర్బంధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు రోడ్లపై వచ్చి పోరాడారన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

# కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ పూర్తిచేయాలి

### - లోక్‌సభలో గళమెత్తిన ఎంపి హరీష్‌మాధుర్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూలై 24, (ప్రభాత వార్త):** కోటిపల్లి నరసా పురం రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్ కోరారు. బుధవారం లోక్‌సభలో ఆయన గళం వినిపించారు. దశబ్దాలుగా కోనసీమ ప్రాంత ప్రజలు ఈ వంతెన కోసం రైలు కూత కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. తన తండ్రి దివంగత లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన ఆశయం అయిన కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. సుమారు 20 లక్షల ప్రజలు అవసరాలు తీరతాయని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కోరారు.

# తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలి

### - వెంకన్న దర్శనంలో గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు



**తిరుమల,జులై 24 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామి ఆశీస్సు లతో తెలుగు ప్రజ లకు శుభాలు కల గాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జెన్‌కో ఎండి చక్రధర్ బాబు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న భారత క్రికెటర్ ప్రసిద్ధ కృష్ణ



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు భారత క్రికెటర్ ప్రసిద్ద కృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టిడిపి కార్యాలయానికి క్యూ కట్టిన వైఎస్సార్సీ బాధితులు

## - భూముల సమస్యలపైనే అత్యధిక అర్జీలు

## - ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి 'అనగాని'



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటిల్లో అత్యధిక భాగం గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన భూ ఆక్రమణాలు, అక్రమాలకు సంబంధించిన వినతులేఉన్నాయి. తమ భూములను ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు, వృద్ధులు పెద్దసంఖ్యలో వచ్చి వినతులు ఇచ్చారు. అలాగే తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని మరికొంతమంది కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానికి కలిసి గత వైసిపి ప్రభుత్వం తమకొస్తున్న డిఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. విద్య, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులు స్వీకరించి శాఖల వారీగా విభజించి ఆయా సంబంధిత అధికారులకు పంపించి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసిపి నేత ఆక్రమించుకుని, పెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లె నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణిశ్రీ చెప్పారు. తన తల్లిదండ్రులు తనకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలంపైన వైసిపి నేతల కన్ను పడ్డాయని ఆ భూమిని చౌకగా కొట్టేసేందుకు తనకు అమ్ముకోనివ్వకుండా గత ఏడాది నుంచి ఇబ్బందులు పెడుతునానరని మాచర్లకు చెందిన బత్తుల

# ఆడికృత్తిక ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

**శ్రీకాళహస్తి, జూలై 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబుఅగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహో ్మత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలు ఈనెల 24వ తేదీ నుంచి ఆగస్టు 3 వరకు జరుగుతాయి. ఈనేపథ్యంలో బుధవారం రాత్రి చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకురార్పణ పూజలు జరిగాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎన్ మూర్తి సంకల్పంతో కార్యక్రమాలు జరిగాయి. ఆడికృత్తిక ప్రధాన ఉత్సవాలు ఈనెల 28 ఆదివారం భరణి, 29 సోమవారం ఆడికృత్తిక, 30న తెప్పోత్సవం, 31 కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఇఒ ఎన్వి యస్ఎన్ మూర్తి బుధవారం తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసి బస్టాండు వెళ్ళే మార్గంలోని పూలదుకాణాల సమీపంలో ఉన్న మెట్లమార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబు అగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేసున్నారు. ఇప్పటికే ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక ఆడికృత్తిక మహోత్సవం పక్కరోజున నారదపుష్కరిణిలో జరిగే స్వామి వారి తెప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైపులు, ద్వారా నీటిని నింపుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులుతో పాటు తలనీలాలు సమర్పించేందుకు వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు స్నానపుగదులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబుచేశారు. భరణి నుంచే భక్తులు కావళ్ళతో మొక్కులు తీర్చుకోవడానికి వస్తారు కాబట్టి ఏర్పాట్లును ముమ్మరం చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ప్రధాన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ఆలయాధికారులు, ఇటు పోలీసులపై ఉంది. ఓప్రణాళికతో ముందుకెళితేనే అది సాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఇఒ ఎన్‌వియస్ఎన్ మూర్తితో చర్చిస్తున్నారు.

# దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 24,ప్రభాతవార్త:** వర్సిటీలోని దూరవిద్య కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, పరీక్షల ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి.రామచంద్రన్,రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్‌లు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఉదయం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం ఆచార్య వేంకటేశ్వర్లు,ఆచార్య రామచందర్,డాక్టర్ సుధాకర్‌లను ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆచార్య వేంకటేశ్వర్లుకు మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు,ఆచార్య రామచంద్రన్‌కు మాజీ కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్‌లు బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్,కోఆర్డినేటర్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి అవకాశం కల్పించిన రాష్ట్రప్రభుత్వానికి, తాత్కాలిక విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావ ధన్యవాదాలు తెలియజేశారు.


వార్త

ఓర్పు చేదుగానే ఉంటుంది, దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో


# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

తల్లి గర్భమునుండి ధనముతేడెవ్వడు, వెళ్లిపోయేటప్పుడు వెంటరాదు, లక్షాధికారైన లవణమన్నమే కానీ, మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీకూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమిలోపల పెట్టి దానధర్మము లేక దాచి దాచి తుదకు దొంగలకిత్తురో, దొరలకవునో తేనె జుంటీగలీయ్యవా తెరువరులకు అని'నరసింహ శతకకారుడు ఏనాడో చెప్పాడు.ఇందులోని అర్థంపరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి,చెడు, నీతినియమాలుఅన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాదికోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడంలేదనేచెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధిచెంది ఉండేదని, దారిద్య్రం రూపుమాపేదని కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. నిన్న మంగళవారం పార్లమెంట్‌లో దేశ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నలభైఎనిమిది లక్షల ఇరవైఎనిమిది వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రతి యేడాది ఇంచుమించు అదేస్థాయిలో ప్రవేశపెడుతున్నారు. నిధులన్నీ వెచ్చిస్తున్నారు. అంచనా మేరకు ఆదాయం రాకపోతే అప్పులు తెచ్చిపెడుతున్నారు. అయినాఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదన్నది అందరికి తెలుసు. ఆ కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో సామాన్యులకు అర్థం కావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతుల పరిస్థితిఏమాత్రం ఆశాజనకంగా లేదు. ప్రకృతి కూడా రైతుపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి,అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు.అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నోపథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. నిన్నటి బడ్జెట్‌లోకూడా 1.52 లక్షల కోట్ల రూపాయలు వ్యవసాయానికి దాని అనుబంధ విభాగాలకు కేటాయించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రుణమాఫీ, రైతుబంధు, రైతుభరోసా లాంటి కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూనే ఉన్నాయి. ఇంత చేస్తున్నా ఇన్ని ప్రోత్సాహకాలు అందిస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది?మూలాల్లోకి ఎందుకు వెళ్లడంలేదు? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. అధికశాతం రైతులు ఇప్పటికీ ప్రైవేట్ వడ్డీలపైనే ఆధారపడుతున్నారు. రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు.నలభై శాతం మంది రైతులకు పైగా సాధారణ వడ్డీకి అప్పులు లభిస్తుండగా 15శాతం మంది చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. రైతులకు రుణ సహాయం అందించడం కోసమే ఏర్పాటైన సహకారరంగం రాజకీయ జోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒకఎత్తు అయితే వ్యవసాయరంగాన్ని నకిలీ నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలు నకిలీవో నాసిరకమో అయితే పంట దిగుబడి వచ్చేసమయంలో ఈవిషయం బయటపడితే అప్పటికే పెట్టుబడి, శ్రమంతా చేసిన అన్నదాతలు కుప్పకూలిపోతున్నారు. ఈ విత్తనాలే కాదు ఎరువులు, క్రిమిసంహారక మందుల్లో నాసిరకం పెరిగిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు. ఈ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. ఈ ఆటుపోట్లను తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. గిట్టుబాటు ధర పెద్ద సమస్యగా మారింది. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. మనదేశ భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేవు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంత అభివృద్ధిసాధించినా ఇప్పటికీ భారత్‌లోనూటికి అరవై శాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్ర పెద్దలు అగ్రభాగంలో అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ప్రజల మీదనే కేంద్రీకరిస్తున్నారనే విషయం బడ్జెట్ కేటాయింపులు పరిశీలిస్తే అర్థమవుతుంది. మొత్తం మీద రైతులకు ఖర్చుపెరిగి రాబడితగ్గి అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్ర ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే.



కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

తిరువళ్లువర్



మీరు విసుగు చెందినట్టు ముఖం వ్రేలాడేస్తేనే మీరు విసుగు చెందుతారు. మీరు శక్తిని చూడగలిగితే మీరు ఉత్సాహంగా ఉండగలరు.


సిడ్నీస్మిత్

# కౌలు రైతుకు రుణం అందేనా?

**రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభు త్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులోమాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడంలేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోసపోవడం తప్ప మిగిలేదేమీ లేదు. పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం.**

కె.శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. రాష్ట్రంలో సాగు భూమిలో 50 శాతంపైగాసాగు చేస్తున్నది కౌలు రైతులే. ఆహారపంటల సాగులో అత్యధిక వాటా వీరిదే. రాష్ట్రంలో వ్యవసాయాన్ని తమ భుజస్కంధాలపై మోస్తున్న అన్నదాతలైన కౌలు రైతులకు ప్రభుత్వాల నుండి సాయం అందడం లేదు. పంట పండించేది, పెట్టుబడి పెట్టేది, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయేది, చివరకు వ్యవసాయ నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నది కూడా కౌలు రైతులే. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తమను ఆదుకుంటుందని కౌలు రైతులు ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కాలంలో కౌలు రైతులకు అన్యాయం జరిగింది. పాత కౌలు చట్టాలను రద్దు చేసి 2019 పంట సాగుదారు హక్కు చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనలు కౌలు రైతుల పాలిట శాపంగా మారాయి. 11నెలలకు సంబంధించి కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకం చేస్తేనే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్ కార్డులు) ఇస్తామని చెప్పడంతో గత ఐదు సంవత్సరాలుగా కౌలు రైతులకు ప్రభుత్వ గుర్తింపు లభించలేదు. అరకొరగా పంట సాగుదారు హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా దెబ్బతిన్న పంటలకు ఇచ్చిన ఇన్‌పుట్స్ సబ్సిడీ కానీ, పంటల బీమా పరిహారం కానీ కౌలు రైతులకు దక్కలేదు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత ఆత్మహత్యలు చేసుకున్న కొంతమంది కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ప్రకృతి వైపరీత్యాలను సైతం లెక్కచేయకుండా పంటల సాగులో పోరాడుతూ మెరుగైన దిగుబడులు సాధిస్తున్న కౌలు రైతులు తమ హక్కులను సాధించుకోవడంలో వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వాలు తమను ఆదుకుంటాయని ఆశతో ఎదురు చూస్తూ మోసపోతున్నారు. 2014లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసింది. అయితే రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలులో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీని కుదించింది. రూ.50వేల వరకు ఒకే విడతగా మాఫీ చేసి, ఆపై రూ.1.5 లక్షల వరకు ఐదు విడతలుగా రుణమాఫీ చేస్తానని చెప్పి మూడు విడతలు మాత్రమే రుణమాఫీ అమలు చేసింది.చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఈ రుణమాఫీలో రైతు మిత్ర, జాయింట్ లయబులిటీ గ్రూపుల ద్వారా కౌలు రైతులు తీసుకున్న రుణాలకు రుణమాఫీ పథకం అమలు కాలేదు. సర్వే నెంబరు ప్రాతిపదికన రుణమాఫీ పథకాన్ని అమలు చేశారు. 95 శాతం మంది భూ యజమానులు తమ భూములను కౌలుకు ఇచ్చిన తామే పంటలు సాగు చేసినట్లుగా పంట రుణాలు బ్యాంకుల ద్వారా తీసుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన సర్వే నంబరు నిబంధనతో పంటలు సాగు చేయని భూ యజమానుల రుణాలే మాఫీ అయ్యాయి. కౌలు రైతులకు మొండిచేయి మిగిలింది. రుణమాఫీ కోసం కౌలు రైతులు ఎదురుచూడటంతో అపరాధ వడ్డీతో అప్పు తడిసిమోపడయింది. బ్యాంకర్లు కౌలు రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి వన్‌టైం సెటిల్మెంట్ పేరుతో తిరిగి అప్పులు కట్టించుకున్నారు. ప్రస్తుతం ఓటిఎస్ పేరుతో ఐదారు సంవత్సరాలుగా కౌలు రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా కౌలు రైతుల సంక్షేమాన్ని విస్మరించింది. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన పంటసాగుదారు హక్కు చట్టం



తో కౌలు రైతులు పెనంనుండి పొయ్యిలో పడ్డారు. అంతకు ముందు తీసుకున్న పంట రుణాలే తప్ప వైసీపీ ప్రభుత్వ కాలంలో కౌలు రైతులకు అదనంగా రుణం వచ్చింది ఏమీ లేదు. 2020-21లో రూ.1054 కోట్లు, 2021-22లో రూ.1744కోట్లు,2022-23లో రూ.1566కోట్లు, 2023-24లో రూ.1676 కోట్లు కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చినట్లుగా బ్యాంకర్లు లెక్కలు చెబుతున్నారు. ఆచరణలో ఇవన్నీ గతంలో తీసుకున్న పంటరుణాలను రెన్యువల్ చేసుకున్నవే. 2024-25కు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కౌలు రైతులకు రూ.4వేలకోట్లు రుణ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్లు రుణలక్ష్యం కాగా ఇందులో రూ.1.66 లక్షల కోట్లు పంట రుణలక్ష్యంగా ప్రకటించారు. రాష్ట్రంలో 50 శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు రూ.4వేల కోట్లు ప్రకటించి గొప్ప కేటాయింపులుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది మొత్తంపంట రుణలక్ష్యంలో కేవలం 3.5 శాతం మాత్రమే. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా రూ.1.5 లక్షల వరకు పంట రుణాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఏలూరు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలని, జిల్లా రుణప్రణాళిక రూ.7,300కోట్లలో జిల్లాలో 75శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు పంట రుణ లక్ష్యాన్ని రూ. 250 కోట్ల నుండి రూ.2వేల కోట్లకు పెంచాలని ఆదేశాలిచ్చారు. కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు మాత్రం భూ యజమాని అంగీకారం లేకుండా ఇవ్వడం లేదు. గత ప్రభుత్వంలో ఇచ్చినట్లుగానే రైతు సేవా కేంద్రాల ద్వారా కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకాలు సిసిఆర్ కార్డులు ఇస్తున్నారు. భూయజమాని పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్‌లు అడుగుతున్నారు.భూ యజమాని అనుమతి లేకుండా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇస్తేనే బ్యాంకుల్లో రుణం పొందడానికి వీలవుతుంది. బ్యాంకర్లు ఒక సర్వే నెంబర్‌పై ఒకరికి మాత్రమే పంట రుణం ఇవ్వాలని నిబంధన ఉందని, అదే సర్వే నెంబర్‌పై మరొకరికి కౌలు రైతుకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో భూ యజమానులకు ఇస్తున్న పంట రుణాలను పంటేతర రుణాలుగా మార్చాల్సిన అవసరంఉంది. పంటరుణాలు మాత్రం వాస్తవ సాగుదారులకే ఇచ్చేలా నిబంధనలు మార్చాలి. 2019పంట సాగుదారుహక్కు చట్టంలో మార్పులు తీసుకురాకుండా ముఖ్యమంత్రి చెప్పినా, మంత్రి చెప్పినా కౌలు రైతులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. కౌలు రైతులకు అనుకూలంగా చట్టంఉన్నప్పుడే కార్డులు అందలేదు. భూయజమానుల ఇష్టాయిష్టాలకు వదిలేస్తేకౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందే పరిస్థితి లేదు. 2011 భూ అధీకృత సాగుదారు చట్టం కానీ, 2019 పంట సాగు ద్వారా హక్కు చట్టం కానీ భూ యజమానుల భూమి హక్కుకు పూర్తి గ్యారెంటీ కల్పించాయి. అయితే భూమి కోల్పోతామని భూ యజమానులు భయపడుతున్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. వాస్తవం ఇది కాదు. పంటలు సాగు చేయకుండా కౌలుతో పాటు పంట రుణాలు,నష్టపరిహారాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పెట్టుబడి సాయం, ఇతర వ్యవసాయ సబ్సిడీలు పొందుతున్న భూ యజమానులు వాటిని కోల్పోతామని మాత్రమే భయపడుతున్నారు. కౌలువ్యవసాయం చేస్తున్న కౌలు రైతుకు ఆచరణలో గడ్డికూడా మిగలడం లేదు. రైతుగా గుర్తింపు పొందవచ్చు. కాస్త అప్పు పుడుతుంది అని మాత్రమే కౌలు వ్యవసాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం లేక అనివార్యంగా కౌలు వ్యవసాయం చేయవలసి వస్తోంది. చివరికి అప్పులు,ఆత్మహత్యలే బహుమానంగా మిగులుతున్నాయి. ప్రభుత్వాలు కౌలు రైతులకి చేసే మేలు చాలా తక్కువ. ప్రచారం మాత్రం చాలా ఎక్కువగా చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభుత్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులో మాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడం లేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోసపోవడం తప్ప మిగిలేదేమీ లేదు.పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం. ●

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030కి సాధించగలమా!

డి.జె.మోహన్‌రావు

నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్డిజి) ఇండియా ఇండెక్స్ 2023-24ని విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురుగాలులు ఉన్నప్పటికీ భారతదేశం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలదిశగా పురోగమిస్తోందనిపేర్కొంది.ఇండియా ఇండెక్స్ అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జాతీయ పురోగతిని కొలవడానికి ఉపయోగించే ప్రధాన సాధనం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనేవి 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికిసమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించడానికై తీసుకొన్న ఒక దృఢమైన సార్వత్రిక ఒప్పందం. మన ప్రపంచాన్ని రూపాంతరం చేయడంలో ఈ 17సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, 169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 అజెండా 2015 సెప్టెంబరులో జరిగిన చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమ్మేళనంలో 193 సభ్యరాజ్యాలచే స్వీకరించబడి 2016జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలను ప్రతిపాదికగా తీసుకొని నీతి ఆయోగ్ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను మదింపు చేస్తుంది. ఈ పదిహేడు లక్ష్యాల్లో పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి పోషకత్వాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలు పెంపు, నాణ్యమైన లింగ సమానత్వంసాధించి మహిళా సాధికారతను పెంపొందించడం,అందరికీ తాగునీటి వసతినికల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర శక్తివనరులు అందించడం, గౌరవప్రదమైన ఉపాధి ఆర్థిక వృద్ధి, పరిశ్రమలు ఆవిష్కరణలు మౌలిక సదుపాయలు, అసమానతల తొలగింపు, సుస్థిర నగరాలు సమూహాలు, బాధ్యతాయుతమైన వినియోగం ఉత్పత్తి, వాతావరణ పరిరక్షణ, సముద్ర జలజీవుల పరిరక్షణ, నేలపై జీవుల పరిరక్షణ, శాంతి న్యాయం బలమైన వ్యవస్థలు, లక్ష్యాల సాధనకు భాగస్వామ్యాలు ఉన్నాయి. భారతదేశం మొత్తంస్కోరు 2018లో 57నుండి 2020-21లో 66కి, 2023-24లో 71కి పెరిగింది. ఇండెక్స్ 2020-21, 2023-24 నివేదికల మధ్య పురోగతిని వేగవంతం చేయడంలో మనదేశం గణనీయమైన చర్యలు తీసుకుంది. పేదరికాన్ని నిర్మూలించడం, గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థికవృద్ధి, వాతావరణ పరిరక్షణలలో గణనీయమైన పురోగతి కనిపించింది. ఇవి ఇప్పుడు ఫ్రంట్ రన్నర్ (65-99 మధ్య స్కోర్) విభాగంలో ఉన్నాయి. వీటిలో గోల్ వాతావరణ పరిరక్షణ అత్యంత అభివృద్ధిని చూపింది. దీని స్కోరు 54 నుండి 67కి పెరిగింది. లక్ష్యం పేదరికాన్ని నిర్మూలించడం స్కోరు 60 నుండి 72కి పెరిగి తర్వాత స్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్ 2023-24 అన్ని రాష్ట్రాలలో ఒకటి నుండి ఎనిమిది పాయింట్ల వరకు మెరుగై మొత్తం స్కోర్‌లో పెరుగుదలను చూపింది. స్కోరు మెరుగుదలలో అసోం, మణిపూర్, పంజాబ్, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్కటి 2020-21 నుండి 8 పాయింట్ల సానుకూల మార్పును సాధించాయి. 2020-21 నివేదిక స్కోర్ 22తో పోలిస్తే ఈసంవత్సరం 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 65నుండి 99 మధ్య స్కోర్ చేశాయి. ముఖ్యంగా 10 కొత్త రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రముఖ విభాగంలో ఉన్నాయి.వీటిలో అరుణాచల్‌ప్రదేశ్, అసోం, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్,మణిపూర్, ఒడిశా,రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, దాద్రా, నగర్‌హవేలీ, డామన్ డాయ్యులున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళ 79, తమిళనాడు 78, గోవా77, హిమాచల్‌ప్రదేశ్ 77, పంజాబ్ 76పాయింట్లతో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా లు 74 పాయింట్లతో పది, పదకొండు స్థానాల్లో ఉన్నాయి.ఆహారం, పోషకాహార భద్రత, ఆరోగ్యం, విద్య, విద్యుదీకరణ, అందరికీ గృహాలు, పారిశుద్ధ్యం, స్వచ్ఛమైన పంట ఇంధనం వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించడం సంస్కరణలకు గణనీయంగా దోహదపడింది. ●

# వసతి గృహ విద్యార్థుల గోస పట్టేదెవరికి?

లకావత్ చిరంజీవి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని మండలాల్లో ఉన్న టువంటి సంక్షేమ హాస్టల్‌లో గురు కులాల్లో ఉన్నత స్థాయిలో ఎదగాలనే లక్ష్యంతో విద్యనుఅభ్యసిస్తున్న విద్యా ర్థిని, విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో, గురుకులాల్లో విద్యార్థులు అనేకమైన గోస పడుతుంటే పట్టేదెవరికి అనిఆందోళన చెందుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెల రోజులు గడుస్తున్నా పట్టించుకు నే వారు లేరని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని గడిచిన కాలంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలో కొన్ని మర ణాల వల్ల విద్యార్థులు భయపడుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, ఇతరత్రా అనారోగ్య సమస్యలు క్షేత్ర స్థాయిలో కొరవడిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనట్టే వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లలో, ఆశ్రమ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో, మోడల్ స్కూల్లో, వసతి గృహాల్లో ఇది జరుగుతున్న పరిస్థితి.లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే ఈ గురుకులాల్లో, వసతి గృహాల్లో విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పట్టించుకునే వారు ఎవరిని విద్యార్థులు అడుగుతున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఒక వసతి గృహంలో బాలిక విద్యాలయంలో విద్యార్థిని సూసైడ్ చేసుకున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణం. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి యంత్రాంగం వెనుక అడుగు వేశారని అంటున్నారు. రాత్రి సమయంలో బాలికల విద్యాలయంలో విద్యార్థినీలు అదృశ్యంకావడం చర్చనీయాంశమైంది. కానీ బాలికల విద్యాలయం సిబ్బంది స్పందించడంతో విద్యార్థినీలు ప్రత్యక్షం కావడంతో పాఠశాల సిబ్బంది, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పవచ్చు.ఎస్సీ వసతి గృహాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డెన్లు స్థానికంగా ఉండాలి. కానీ కొన్ని చోట్ల మాత్రం అసలుకే ఉండరు. ఇంకొన్ని చోట్ల పట్టణాల నుండి జిల్లాకేంద్రాల నుండి అప్‌అండ్‌డౌన్ చేస్తుంటారు. రాత్రి సమయంలో మాత్రం అసలుకే ఉండరు. కనీసం వాచ్‌మెన్ కూడా కనబడరు.వార్డెన్లు కూడా అందుబాటులో ఉండరు. పట్టణాలకే పరిమితం కావడంతో విద్యార్థులు సమస్యలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులుపడుతున్నారు. అదే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి వసతి గృహాలలో బాలికల,



బాలుర వసతి గృహాలలో ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, మండలస్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో, వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడంతో ఇదే అదునుగా భావించిన వర్కర్లు మేమే రాజులంటూ వండిందే తినాలని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గత సంవత్సరం గురుకులాల్లో వసతిగృహాల్లో కలుషిత ఆహారం తినడం వలన ఎంతో మంది విద్యార్థులు అనారోగ్యం బారినపడ్డారు. వసతి గృహాలకు వెళ్లాలంటే విద్యార్థిని, విద్యార్థులు భయపడే పరిస్థితి ఏర్పడుతున్నది. అంతేకాదు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాముందు ఆలోచిస్తున్నారు. అదేవిధంగా అపరిశుభ్రమైన పరిసరాలతో సీజనల్ వ్యాధులు అంటూ విషజ్వరాలు చుట్టుముట్టి తరచూగా అనారోగ్యాల బారినపడుతున్నారు. ఏ చిన్న జ్వరం, జలుబుతో ఇబ్బందులు పడ్డా తల్లిదండ్రులే ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందస్థాయి సిబ్బంది విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారన్న మాటలు నిజమన్నట్టు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వసతి గృహాలు, గురుకులాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా అటువంటి వాటిని పట్టించుకునేవారు లేరని గట్టిగానే చెప్పవచ్చు. అలాగే కొన్ని చోట్ల విద్యార్థులకు అనుగుణంగా సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీరు కూడా బయట నుండి విద్యార్థులే మోసుకొచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. పలు వసతి గృహాలకు, గురుకులాలకు కంచె లేకపోవడంతో కొన్ని జంతువులు స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. ఏదైనా చిన్నపాటి జ్వరం వచ్చినా, విద్యార్థులకు మందుగోలిని ఇచ్చే నాథుడే కరవవుతున్నాడు.ఇప్పటికీ వసతి గృహాలలో వైద్య సిబ్బందిని నియమించలేదనీ తెలుస్తోంది. దీంతో వసతి గృహాల వార్డెన్లు తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. వసతి గృహాల్లో గోడలపై ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కనిపిస్తున్నా అదిఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం కాకుండా పెట్టిందే తినాలంటూ విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు అక్కడక్కడవ్యవహరిస్తున్నారు.ఉడికీ ఉడకని అన్నం, పప్పునీళ్లచారును తినేందుకు విద్యార్థులు ఇష్టపడడం లేదు. ఒకవేళ భోజనం ఉదయం మిఇలితే మధ్యాహ్నం, మహద్యాహ్నం మిఇలితే సాయంత్రం విద్యార్థులకు సరిపెడతారు. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు,అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘా సారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదని తెలుస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశముంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ●

# ప్రజావాక్కు



## ప్రజలకు అన్నీ తెలుసు!

రాష్ట్ర ముఖ్యమంత్రి వైకాపా అక్రమాలు ప్రజలకు తెలియాలిఅంటూ ప్రతిసమావేశంలో చెబుతున్నారు. వైకాపా అక్రమాలు తెలిసే ప్రజలు వైకాపాను ఎన్నికల్లో తిరస్కరించారు. గత అయిదు సంవత్సరాలుగా మీడియాలో వైకాపా అక్రమాలపై పలు కథనాలు ఆధారాలతో సహా ప్రచురించారు. ఇంకా వెలుగుచూస్తూనే ఉన్నాయి.ఆ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోచుకున్న ప్రజల సంపదను రాబట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇంకా ముఖ్యమంత్రి ప్రతి రోజూ పాత చింతకాయ పచ్చడిలా ప్రజలకు తెలియాలి అనడం అర్థరహితం. ప్రభుత్వం ప్రజాధనానికి ధర్మకర్త. రాష్ట్రంలో చట్టాలే కాదు, కనీసం సీసీ కెమెరాలు కూడా పనిచేయడంలేదు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్లు తగలబడుతున్నాయంటే ప్రభుత్వ అసమర్థతకు అద్దంపడుతున్నది. కేవలం అభివృద్ధి సంక్షేమమే కాదు, ప్రజలు సుపరిపాలన కోరుకుంటున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

## విరుద్ధ నిర్ణయం

గ్రాట్యుటీ చెల్లింపు సవరణ చట్టం 2018 నుండి అమలులోకి వచ్చింది. ఈ సవరణ ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపును పది లక్షల గరిష్ట పరిమితి నుండి 20లక్షలకు గరిష్ట పరిమితికి పెంచారు.కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయం ప్రకారం పెంపుదల చేసినగ్రాట్యుటీ చెల్లింపులను 2016 నుండి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2017 నుండి పబ్లిక్ సెక్టార్ అధికారులకు,2018నుండిఇతరఉద్యోగులకు వర్తింప చేస్తున్నారు. దీని ప్రకారం 2017 నుండి కోల్ ఇండియా సింగరేణి రిటైర్డ్ అధికారులకు 2018 నుండి రిటైర్డ్ ఉద్యోగులకు పెంచిన గ్రాట్యుటీ 20 లక్షలు వర్తింప చేస్తున్నారు. ఈ నిర్ణయం భారత రాజ్యాంగ సహజ సూత్రాలకు విరుద్ధంగా ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

ఒకబాధ్యతగల ఆఫీసర్‌గా ప్రభుత్వయంత్రాంగంలో ఉన్న స్మితాసబర్వాల్ దివ్యాంగుల రిజర్వేషన్ల గురించి అలాగే వారు సివిల్ సర్వీసెస్‌కి అర్హులు కారు అని ఆమె చేసిన మాటలుసిగ్గుచేటు. వ్యవస్థలో జరిగిన ఒకతప్పును దృష్టిలో పెట్టుకొని పూర్తిగా వ్యవస్థని నిందించడం వికలాంగులపట్ల వివక్షతను చూపడమనేది అజ్ఞానమని చెప్పాలి.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

## ఇది ప్రభుత్వ వైఫల్యమే!

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లదహనం ప్రభుత్వ ఉదాసీనతకు, వైఫల్యానికి అద్దంపడుతుంది.మూడు సంవత్సరాల క్రితం నెల్లూరు కోర్టులో ఫైళ్ల దొంగతనం, దాని ఆచూకీ, ఇంతవరకు తేలని వైనం, ఆ దొంగతనం వెనుక ఎవరు ఉన్నారన్న విషయాన్ని పాలకులు విస్మరించడం ఆశ్చర్యంగా ఉంది. అలాగే ఇరవై రోజుల క్రితం విజయవాడలో కూడా కాలుష్య నియంత్రణమండలి,మైనింగ్‌శాఖకు చెందినఫైళ్లను తగల బెట్టారు. ఇంకా పలుశాఖల్లో కీలక దస్త్రాలు కనపడని వైనాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు పని చేయకున్నా పట్టించుకునే నాధుడేలేడు.పరిస్థితి తీవ్రతను గుర్తించకపోవడం మంత్రుల వైఫల్యంగానే భావించాలి. ఇదేపరిస్థితి కొనసాగితే మంత్రులు,ప్రభుత్వం కూడా అభాసుపాలవుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పెనాల్టీ వేయాలి

పర్యావరణ రక్షణ,శుభ్రత అని ఎంతోగొప్పగా అందరూ మాట్లాడుతూ ఉంటారు. కానీ ముఖ్యంగా కెపిహెచ్‌బి కాలనీలో ఏ ప్లాట్‌లో ఏపని చేసినా అంటే డ్రైనేజీ బాగు చేయించినా, పెయింట్స్ వేయించినా, వాటర్‌పైపులు బాగు చేసే సందర్భంలో నైనా రోడ్లను అడ్డగోలుగా తవ్వేసి వాటిని అలాగే వదిలేసిన సందర్భం అయినా,యధేచ్ఛగా తీసేసిన వేస్ట్ మెటీరియల్ అలాగే రోడ్లపై వదిలేయడం వల్ల ఎంతో దుర్వాసనాలతోపాటు ఈ వర్షాకాలంలో పరిస్థితి మరీ దిగజారుతోంది. కఠిన నిర్ణయాలు ఒక్కోసారి మంచి ఫలితాలు ఇస్తాయి. ఇలా వేస్టేజీ రోడ్లపై వేసే వారికి పెనాల్టీ వేయాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## విద్యకు నిధులు తగ్గింపు సరికాదు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులను భారీగా తగ్గించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.29లక్షల కోట్లు కేటాయించగా ఈసారి మరింత పెంచి నిధులను కేటాయించాల్సిందిపోయి రూ.9వేల కోట్లు తగ్గించి రూ.1.20 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడం సరి కాదు.విశ్వవిద్యాలయాల నిధుల సంఘం నిధుల్లో భారీగా కోత పడింది. గతయేడాది బడ్జెట్‌లో రూ.6,409 కోట్లు కేటాయించగాఈసారి కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. అంటే 61 శాతం నిధులు తగ్గిపోయాయి. ఈ నిర్ణయం యూనివర్సిటీ పరిశోధన విభాగంపైప్రభావం చూపనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



# అధ్యక్ష రేసులో కమలా హ్యారిస్

## పెరుగుతున్న మద్దతు

## జోరుగా అందుతున్న విరాళాలు

**వాషింగ్టన్,జులై 24:** అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హ్యారిస్ పేరు అధికారికంగా ఇంకా ఖరారుకానప్పటికీ ఆమెకు మద్దతు విపరీతంగా పెరుగుతోంది. బైడెన్ వైదొలిగి కమలా హ్యారిస్ పేరు ప్రచారంలోకి వచ్చినవెంటనే ఆమెకు విరాళాలు జోరుగా అందుతున్నాయి. పార్టీలోని మెజార్టీ నేతలంతా ఆమెకే మద్దతుప్రకటించడంతో త్వంలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని చెపుతున్నారు. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె దేశభవిష్యత్తుకోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నట్లు ప్రకటించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హ్యారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్దపెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలుచేస్తున్నారని ఎద్దేవాచేసారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చినవారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారని, కానీ మా పార్టీ అలా కాదని ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నామని అన్నారు. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే 24 గంటల్లో మాకు భారీ ఎత్తున విరాళాలు వచ్చాయని ప్రజలమద్దతుతోనే అది సాధ్యమైందని, ప్రజాప్రయోజనాలే తొలిప్రాధాన్యంగా మేం పాలన అందిస్తామని కమలా హ్యారిస్ అన్నారు.

ఈదేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారని కానీ మేం అలా జరగనీయబోమని అమెరికన్ల భవిష్యత్తు తరాలకోసం స్వేచ్ఛకోసం మేం పోరాడతామని అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని మాతృత్వపు స్వేచ్ఛను గౌరవిస్తామని తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుందని, వారేంచేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదని అన్నారు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటామని హ్యారిస్ అన్నారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అందుకే తాను అధ్యక్షరేసులోకి దిగానని ఆమె వెల్లడించారు.

# ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి



## ప్రభుత్వంపై ఒత్తిడి తెండి: రాహుల్‌ను కోరిన రైతు నేతలు

**న్యూఢిల్లీ,జులై 24:** రైతు ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధంచేయాలని కోరుతూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అలాగే ప్రస్తుత ఎంఎస్పీ వ్యవస్థనుప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ రైతు సంఘాలప్రతినిధులు ఎఐసిసి నాయకుడు ఇండియాకూటమినేత రాహుల్‌గాంధీని కలిసారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో 12 మంది రైతునాయకులు ఆయన్ను కలిసారు. వీరిలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కెసివేణుగోపాల్, దీపిందర్‌సింగ్ హూడాలు కూడా రైతునేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రైతులను పార్లమెంటు ఆవరణలోనికి అనుమతించరన్న అనుమానం ఉంది. దీనితో మేం వారిని ఆహ్వానించామని అయినా వారిని పార్లమెంటులోపలికి అనుమతించలేదని, ఎందుకంటే వారు రైతులు అందుకేనని రాహుల్ అన్నారు. రైతులవాణిని పార్లమెంటులో వినిపిస్తామని రాహుల్ అన్నారు.

రైతులంతా ఢిల్లీకి మళ్లీ మార్చి నిర్వహించాలని నిర్ణయించుకున్నారని వారి హక్కులను ఎవ్వరూ అడ్డగించలేరని అవసరమైతే ప్రైవేటు మెంబర్ బిల్లు అనుకుంటే మేం అందుకు కూడా సిద్ధమేనన్నారు. రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం విఫలం చెందిందని, స్వామినాథన్ కమిటీ నివేదిక అమలు విధిగా చేపట్టాల్సిందేనని, మేం ఢిల్లీకి మార్చి నిర్వహించక తప్పదని అన్నారు. అంతకుముందు రైతు నాయకులు తమతమ రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను రాహుల్‌కు వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తిచేసారు. 2020లో నిరస నలు చేసిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని రైతు ప్రతినిధులు చెప్పారు. రైతు సంఘాలు దేశ వ్యాప్తంగా నిరస నలుచేస్తూ రైతు ఉత్పత్తులకు కనీస చట్టబద్ధత కల్పించాలని స్వామినాథన్ కమిషన్‌న ఇవేదికలు అమలుచేయాలని, సి2ప్లస్50ఫార్ములా అమలు చేయాలని మద్దతుధరలు లెక్కించే సమయంలో ఉత్పత్తి వ్యయం, భూమి ధరలనుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మాత్రం ఎ2ప్లస్ ఎఫ్‌ఎల్‌ప్లస్ 50 శాతం అన్న విధానం అమలుకు మీనమేషాలు లెక్కిస్తోందని రైతునేతలు చెప్పారు. మద్దతుధర నిర్ణయ విధానం మార్పుతోపాటు కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని వారిప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. రెండేళ్లక్రితం ఇవే డిమాండ్లతో సుదీర్ఘంగా నిరసన నిర్వహించారు. ఈనిరసనలు నిరవధికంగా నిర్వహించేందుకు రైతుసైన్యం ట్రాక్టర్లలోనే తమ నిత్యావసరాలను తెచ్చుకున్నారు. ఢిల్లీ నగరంలోకి వచ్చే కీలక రోడ్లన్నింటినీ మూసివేసారు.

ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయింపుతోపాటు రాష్ట్రాల్లోపోలీసులకు రైతులకు మధ్యజరిగిన ఘర్షనలతో ప్రభుత్వం దిగివచ్చింది. వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కితీసుకుంటున్నట్లుప్రకటించింది. ఎంఎస్‌పికి సంబంధించి రైతులు ఫార్ములా మార్పుకోరడంతో పెండింగ్‌లోనే ఉంచింది. రెండోసారి కూడా ఢిల్లీచలో నిర్వహించారు. రైతురుణమాఫీ చేయాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ఈధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలకారణంగానే కీలక రాష్ట్రాల్లో బిజెపిసీట్లను కోల్పోయింది. ప్రభుత్వం ఐదేళ్ల ఎమ్మెస్పీ కాంట్రాక్టును ఆఫర్‌చేసింది. పాతపద్ధతిలోనే కొనసాగించేందుకు సూచిస్తే రైతులు నిరాకరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్‌మజదూర్ మోర్చాలు ముందు రోజు ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దహనం చేసాయి. అంతేకాకుండా ఆగస్టు 15వ తేదీ దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# పకోడి చేసుకుని తిని, ఇల్లు గుల్ల చేసిన దొంగలు!

## ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఘటన!

**లక్నో, జులై 24:** చక్కగా పకోడీలు వేసుకుని తిని, బీడీలు కాల్చి, ఇలా నచ్చిన పనులన్నీ చేసుకుని, ఇల్లు గుల్ల చేసింది ఓ దొంగల ముఠా. ఒక్కో ఇంట్లో రూ.లక్షల విలువైన వస్తువుల్ని చోరీ చేసారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరిగిన దొంగతనం తీరు చూసి పోలీసులు విస్తుపోయారు. తమసామగ్రి పోయిందని తెలుసుకున్న యజమానులు లబోదిబో మంటున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే? పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నోయిడాలోని పదులకొద్దీ ఇళ్లలో చోరీ జరిగింది. ఓ నివాస సముదాయంలో గంటల వ్యవధిలో ఆరు దొంగతనం కేసులు నమోదయ్యాయి.

సెక్టార్ 82కు చెందిన శ్రీరామ్ త్రిపాఠి ఇంట్లో రూ.40లక్షల విలువైన నగదు, బంగారం, ఇతర సామాన్లు చోరీ అయ్యాయి. ఆ సమయంలోవారు కుటుంబంతోకలిసి మధ్యప్రదేశ్ వెళ్లారు. ఎలాంటి శబ్దం రాని కొన్ని పరికరాలను ఉపయోగించి దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. అప్పుడే వారు వంటగదిలోకి వెళ్లి పకోడీలు చేసుకుని ఆరగించారు. తర్వాత చక్కా సామాన్లు సర్దేసుకుని వెళ్లిపోయారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన శ్రీరామ్ కుటుంబం ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించి లబోదిబోమన్నారు. మరికొన్ని ఇళ్లల్లోనూ అదే పరిస్థితి. రిచా బాజ్‌పాయ్‌నివాసంలో రూ.3 లక్షల ఖరీదైన ఆభరణాలు పోయాయి. ఆమె ఇంట్లో దొంగలు బీడీలు తాగి, పాన్ నమిలినట్లు పోలీసులు గుర్తించారు. కొన్ని ఇళ్లల్లో దొరికిన ఆహారం తిన్నారు. ఒకరోజు వ్యవధిలోనే ఇన్నిచోరీలుజరిగేసరికి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం పోలీసులు ఆ దొంగల ముఠా కోసం గాలిస్తున్నారు. సెంట్రల్ నోయిడా అడిషనల్ డిసిపి హ్రిదేశ్ కఠారియా మాట్లాడుతూ దొంగల గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# హైవే బారికేడ్లు వెంటనే తొలగించండి

## హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,జులై 24:** సమస్యల పరిష్కారంకోసం ఆందోళన చేస్తున్న రైతులకు ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గుర్తించామని సుప్రీంకోర్టు ప్రకటించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేసింది. శంభూ సరిహద్దు వద్ద పరిస్థితులపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలుచేసింది. రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు కొన్ని చర్యలుచేపట్టాలని లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలని భావిస్తారు ఇక్కడినుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే కానీ మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కనిపిస్తోంది. స్థానిక సమస్యలు విస్మరించి మీరు స్వప్రయోజనాలగురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో అన్నదాతలు ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్‌కావాలని అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించడంలేదని కేంద్రంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. రైతుల డిమాండ్ పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియానా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని అప్పటిదాకా శంభు సరిహద్దుల్లో యధాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దుల్లోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

రైతుల ఉద్యమం సందర్భంగా హరియానాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దువద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవలే పంజాబ్ హరియానా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తంచేసింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుందని, ట్రాఫిక్‌ను నియంత్రించడం రాష్ట్ర బాధ్యత అని జాతీయ రహదారిని తెరవాలని, కానీ రాకపోకలను నియంత్రించండి అని ధర్మాసనం ఆదేశించింది.



## నీట్ అక్రమాలకు పాల్పడితే ఐదేళ్ల జైలు, పదిలక్షల జరిమానా

**పాట్నా,జులై 24:** నీట్ వంటిప్రతిష్టాత్మక పరీక్షాప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారం ఇటీవల దేశం మొత్తం సంచలనం కలిగించి దుమారం రేపింది. ఈ క్రమంలో ప్రశ్నాపత్రి లీకేజిలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ నియామక పోటీపరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు బీహార్ అసెంబ్లీలో కీలక బిల్లును బుధవారం ఆమోదించారు. బీహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అవకతవకల నిర్మూలన) బిల్లు 2024ను రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్ చౌదరి సభలోప్రవేశపెట్టగా ప్రతిపక్షాల వాకౌట్‌మధ్య మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందింది. నీట్‌యుజి పరీక్షప్రశ్నాపత్రం లీక్ అక్రమాల ఆరోపణలపై చెలరేగిన వివాదానికి బీహార్ కేంద్ర బిందువుగా ఉన్న క్రమంలో పోటీ పరీక్షల్లో అక్రమాలను కట్టడిచేయడమే లక్ష్యంగా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గమనార్హం. ఈ బిల్లుప్రకారం ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి మూడేళ్లనుంచి ఐదేళ్లవరకూ జైలు శిక్ష రూ.10 లక్షల జరిమానాతోపాటు మరింతకఠిన శిక్షలు అమలుచేయాలని నిర్ణయించారు.

# పాలిగ్రాఫ్ పరీక్షలు నిరాకరించిన ఇమ్రాన్



**లాహోర్, జులై 24:** పాకిస్తాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాలిగ్రాఫ్ పరీక్షలకు తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఏడాదిమే 9వ తేదీ జరిగిన దాడులకు సంబంధించి ఆయనపై డజనుకుపైగా కేసులునమోదయ్యాయి. వీటిలో విచారణ నిర్వహించేందుకు లాహోర్ పోలీసులు ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్షలుచేయాలని నిర్ణఇంచారు.అయితే ఇందుకు ఇమ్రాన్‌ఖాన్ ససేమిరా అన్నారు. 12 మంది సభ్యులున్న ఫోరెన్సిక్ టీమ్ ఇమ్రాన్ ఉంటున్న ఆడియాలాజైలుకు వెళ్లారు.

71 ఏళ్లక్రికెటర్, రాజకీయ నాయకుడు ఈనిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2023మేనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో దాడులు జరిగాయి. పిటిఐ వ్యవస్థాపకుడిని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో అప్పటికే అరెస్టులు చేసింది. 190 మిలియన్ పౌండ్ల అవినీతికేసుకు సంబంధించి ఆయన్ను అరెస్టుచేయడంపై పిటిఐ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ 200కిపైగా కేసులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి కూడా ఆయన జైలులోనే ఉన్నారు. డిఎస్‌పి ఆధ్వర్యంలోని లాహోర్ పోలీస్ బృందం జైలు ఆవరణకు వచ్చింది. పంజాబ్ ఫోరెన్సిక్ సైన్స్ ఏజెన్సీ నిపుణుల బృందం కూడా అక్కడకు వచ్చింది. నిపుణులు వాయిస్ మ్యాచింగ్, ఫోటోగ్రామెట్రీ పరీక్షలు నిర్వహించాలనియత్నిస్తే ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. 15నిమిషాల పాటు ఇమ్రాన్ పోలీసుల ప్రశ్నలకు స్పందించారు. అయితే పాలిగ్రాఫ్ పరీక్షలకు మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. మే 9వ తేదీ దాడులకు సంబంధించి పోలీసులు ఆయనపై పలు ప్రశ్నలు సంధించారు. లాహర్ కార్ప్స్ కమాండర్ నివాసం, మిలిటరీ ఆవాసాలు,ప్రభుత్వ ఆస్తులు విధ్వంసంపై ఆయన్ను పలు ప్రశ్నలువేసినట్లు తేలింది. కాగా ఖాన్ సహాయనిరాకరణపై పోలీస్ బృందం డిఐజి జీషన్ అస్గర్‌కు నివేదికి ఇచ్చింది. సీనియర్ పోలీస్ అధికారులతో చర్చించి మరొక వ్యూహం అనుసరిస్తామని ఆ తర్వాతనే ప్రాసిక్యూషన్ విభాగంతో కలిసి జైలుకు వెళదామని ఆయన వివరించారు.ఆనాడు జరిగిన మిలిటరీ దాడులకు సంబంధించి 100 మందికిపైగా పిటిఐ కార్యకర్తలను మిలిటరీ కోర్టుల్లోనే విచారణ చేసారు. సివిల్, మిలిటరీ అధికారులు ఖాన్ ఈ కుట్రలుచేసారని అందువల్లనే ఆయన్ను అరెసు చేసినట్లు చెప్పారు. అయితే ఖాన్ ఈ ఆరోపణలు కొట్టివేసారు. కార్యకర్తలనుతాను శాంతియుతంగా నిరసన తెలియజేయాలనిమాత్రమే కోరానని, అదికూడా జిహెచ్‌క్యూ వద్దనే చేయాలని సూచించినట్లు తెలిపారు. అత్యంతభద్రత ఉన్న ఆడియాల జైలులో ఇమ్రాన్‌ఖాన్‌ను ఉంచారు. తోషాఖానా అవినీతికేసు, సైఫర్‌కేసు, ఇస్లామికేతర వివాహంకేసు వంటివి ఉన్నాయి. ఆయన భార్య బుష్రా బీబీని కూడా అధికారులు జైలుకు పంపించారు. మాజీ ప్రధానికి బెయిల్‌మంజూరు అయినా కూడా ఆయన్ను జైలు అధికారులు విడుదలచేయలేదు. గత ఏడాది ఆగస్టు ఐదో తేదీ ఖాన్‌ను అరెస్టుచేసారు. తోషాఖానా అవినీతి కేసులోనే ఆయనకు ఈ శిక్షపడింది. ఈ కేసుతోపాటు మరికొన్ని కేసులకు సంబంధించి ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులో ఉన్నారు.

## నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ బెంగాల్ తీర్మానం!

**కలకత్తా, జులై 24:** నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ ఇప్పటికే తమిళనాడు తీర్మానం చేయగా .. తాజాగా ఆ జాబితాలో మరో రాష్ట్రం వచ్చి చేరింది. దేశవ్యాప్తంగా వైద్య విద్యాకోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమ బెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది. నీట్ పరీక్ష రుద్ద చేసి అంతకు ముందు ఉన్న పద్ధతిని అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వేళ.. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు మళ్లీ ఈ పరీక్ష నిర్వహంచాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

దేశంలో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీసేలా ఈ పరీక్షను కేంద్రానికి అప్పగించినప్పుడే నిరసనలు తెలిపామని, నీట్‌ను కేంద్రం నిర్వహించరాదని నాడు గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్న నరేంద్ర మోడీ డిమాండ్ చేసిన అంశాన్ని బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా విద్యావ్యవస్థలో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన వారు ఈ తీర్మానం తీసుకొస్తున్నారని బిజెపి మండిపడింది. తృణమూల్ కాంగ్రెస్, పారదర్శకతకు అస్సలు సంబంధమే లేదని బీజేపీ నేత శంకర్ ఘోష్ ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష నుంచి తమిళనాడు మినహాయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ జూన్ అఖరి వారంతో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష రద్దుచేయాలని ఒత్తిడి చేస్తూ శాసనసభలో తీర్మానాలు చేయాలని ఆ రాష్ట్ర సీంఎ ఎంకే స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఝూర్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ,పశ్చిమ బెంగాల్ శాసనసభల్లోనూ తీర్మానం చేయాలని కోరుతూ లేఖ పంపారు.

## శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో

# 82వ స్థానంలో భారత్




**న్యూఢిల్లీ, జులై 24:** ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్ట్ కలిగిన దేశాల జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ అనే సంస్థ విడుదల చేసింది. అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. ఇందులో గతంతో పోలిస్తే భారత్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుంది. తాజా జాబితాలో మన పాస్‌పోర్ట్ 82వ స్థానంలో ఉండటం గమనార్హం. సెనెగల్, తజకిస్థాన్ దేశాలతో కలిపి భారత్ ఈ ర్యాంకింగ్‌ను పంచుకుంది. మన పాస్‌పోర్ట్‌తో ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ వంటి ప్రపంచంలోని 58దేశాలకు వీసా లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఇక, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 195 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చని నివేదిక తెలిపింది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ స్పెయిన్, జపాన్ సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 192 దేశాలకు వీసా రహిత ప్రయాణం చేయవచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, స్వీడన్ పాస్‌పోర్టులు మూడో స్థానం దక్కించుకున్నాయి. వీటితో 191 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. 186 దేశాలకు వీసా రహిత ప్రయాణంతో అమెరికా ఈ జాబితాలో 8వ స్థానం దక్కించుకుంది. జాబితాలో అట్టడుగున 103వ స్థానంలో అఫ్ఘానిస్తాన్ ఉంది. ఆదేశ పాస్‌పోర్ట్ కలిగినవారు 26 దేశాలకు వీసా రహిత ప్రయాణాలు చేయవచ్చని పాస్‌పోర్ట్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది.

## సైన్యంలో చేరేందుకు యువతకు రష్యా బంపర్ ఆఫర్

**మాస్కో, జులై 24:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం మొదలయి రెండేళ్లు దాటేసిందని, ఎప్పుడు ముగుస్తుందో తెలియనిపరిస్థితి నెలకొంది. ఉక్రెయిన్‌నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉండటంతో రష్యా పక్షాన కూడా ప్రాణనష్టం తీవ్రంగానే ఉంది. ఈక్రమంలోయువత సైన్యంలో చేరేలాప్రోత్సహించేందుకు క్రెమ్లిన్ కొత్త ఆఫర్ ప్రకటించింది. మాస్కో యువత సైన్యంలో చేరితే 1.9 మిలియన్ రూబుల్స్ సైనింగ్ బోనస్ కింద ఇస్తామని నగర మేయర్ సెర్గీ సోబియానిన్ ప్రకటించారు. భారత కరెన్సీలో ఈ మొత్తం 18 లక్షలరూపాయలుంటుంది. ఈ ఆఫర్ స్వీకరించినవారు ఏటా 5.2 మిలియన్ రూబుల్స్ అంటే 48.8 లక్షలరూపాయలు సంపాదించే అవకాశం లభిస్తుందని సెర్గీసోబియానిన్ తెలిపారు. ఎవరైనా ఉక్రెయిన్‌తో పోరాడుతూ గాయపడితే 5690-11,390 డాలర్లు పొందే అవకాశం ఉంటుంది. మరణించినసైనికుడి కుటుంబీకులకు 3,4150 డాలర్లుప్రభుత్వం చెల్లిస్తుంది. యుద్ధంలో ఇప్పటివరకూ రష్యన్ సైనికుల మరణాల సంఖ్యను గోప్యంగా ఉంచారు. ఒక్క మే,జూన్‌నెలల్లోనే సుమారు 70 వేలమంది సైనికులు చనిపోవడమో గాయపడటమో జరిగిందని యుకె రక్షణశాఖప్రకటించింది ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాకు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి. కొన్ని అంచనాలప్రకారం యాక్టివ్‌గ్రౌండ్ డ్యూటీలోని 87 శాతంమందిసేనలను రష్యా ఇప్పటికే నష్టపోయిందన్న అంచనాలున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ తెలిపింది. ఈక్రమంలోనే క్రెమ్లిన్‌లో డిసెంబరులో దళాల సంఖ్యను మరో 1.70 లక్షలుపెంచాలనిన్ణియించింది. దీనితో రష్యా సైన్యం 22 లక్షలకు చేరనుంది.

# నేపాల్ విమానప్రమాదం భారత్‌కూ ఓ హెచ్చరిక

## దేశంలో ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు


### తీవ్ర విషాదం నింపిన మంగళూరు, కోజీకోడ్ విమాన దుర్ఘటనలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నేపాల్ రాజధాని ఖాఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో 18 మంది మరణించడం సంచలనం రేపగా టేబుల్ టాప్ రన్‌వే కారణంగా ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తేల్చారు. కాగా నేపాల్ దుర్ఘటన భారత్‌కూ ఓ హెచ్చరికలా విమానరంగ నిపుణులు చెబుతున్నారు. భారత్‌లోని ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు వుండగా ఇందులో 2010లోకర్నాటకలోని మంగళూరులో జరిగిన దుర్ఘటనలో 158 మంది 2020 ఆగస్టులో కేరళలోని కోజీకోడ్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో 18 మంది ప్రయాణీకులు మరణించారు. టేబుల్ టాప్ రన్ వేల విషయంలో పౌర విమానాయాన సంస్థ తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ఈ తరహా రన్ వేలను సమూలంగా మార్చాలని లేకుంటే భవిష్యత్తులో ఇటువంటి రన్ వేలు మరిన్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారే వీలుందని నిపుణులు హెచ్చరించసాగారు.

టేబుల్ టాప్ రన్‌వేల గురించి మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. అసలు టేబుల్ టాప్ రన్ వే అంటే ఏమిటనేది ఒక సారి చూద్దాం.. పేరుకు తగినట్లుగానే చిన్న టేబుల్ ఉపరితలం మాదిరిగానే ఇక్కడి రన్ వేలు ఏటవాలుగా వుంటాయి. ఈ తరహా రన్‌వేలు వున్న విమానాశ్రయాలు కేవలం ఎత్తయిన కొండలు, లోయల మధ్య మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఈ రన్‌వేలకు రెండు వైపుల ఎత్తయిన కొండలు లేదా లోయలు వుంటాయి. సాధారణ విమానాశ్రయాలలో వున్నట్లుగా విశాలమైన రన్‌వేలు ఇక్కడ వుండవు. టేబుల్ టాప్ రన్‌వేలు వున్న విమానాశ్రయాలలో రన్‌వేలు చాలా తక్కువ నిడిది కలిగి వుంటాయి. కొన్నిచోట్ల రన్‌వేల దూరం కిలోమీటర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం వరకే వుంటాయి.

టేబుల్ టాప్ రన్ వేలు కలిగివున్న విమానాశ్రయాలలో షార్ట్ ఫీల్డ్ ఫెర్మార్మెన్స సాంకేతిక పరిజ్ఞానం వున్న విమానాలు మాత్రమే దిగేందుకు అనువుగా వుంటాయి. సాధారణ రన్‌వేల మాదిరిగా టేబుల్ టాప్ రన్‌వేలపై విమానాలను దించేందుకు యత్నిస్తే ప్రమాదం తప్పదని వైమానిక రంగ నిపుణులు చెబుతు న్నారు. నాలుగు అంతర్జాతీయ విమానాశ్ర యాలు వున్న ఏకైక రాష్ట్రం కేరళ కాగా ఇందులో టేబుల్ టాప్ రన్‌వే వున్న కోజీకోడ్‌లో ఉన్నం తలో అన్ని వసతులు వున్నా గల్ఫ్ దేశాలలో కరోనా సయయంలో చిక్కుకున్న కేరళ వాసు లను తీసుకువస్తూ వర్షం సమయంలో ప్రమా దానికి లోనయ్యింది. ఈ దుర్ఘటనలో 18 మంది మరణించగా మరో 50 మంది గాయపడ్డారు. దీని తరువాత సిక్కింలోని పాక్యోకింగ్, హిమా చల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోనూ టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు వున్నాయి. అయితే భారత్‌లో టేబుల్ టాప్ రన్ వేలు కలి గిన విమానాశ్రయాలు ఐదు వుండగా ఇందులో ఒక్క కోజీకోడ్ విమానాశ్రయంలో మాత్రమే అంతర్జాతీయ విమానాల రాకపోకలు ఎక్కువగా

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉండాలి

## ఏలూరులో పత్తేబాద రైతు బజారు, రైస్ మిల్లును తనిఖీ చేసిన జెసి...



ఏలూరు, ప్రభాతవార్త నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణలో ఉంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక పత్తేబాద రైతు బజారు, ఏలూరు 2 వ టౌన్ తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. బహిరంగ మార్కెట్ కంటే బియ్యం, కందిపప్పు, పంచదార వంటి నిత్యావసరమ సరుకులు రైతుబజారులో తక్కువ ధరలకు అందించాలన్నారు. రైతు బజారుల్లో చౌక ధరలతో ప్రజలకు అందుబాటులో ఇచ్చుటకు జిల్లాస్థాయి యంత్రాంగం పనిచేస్తుందని, ఈ అవకాశమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరియున్నారు. ఇందు విషయమై సరైన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరా అధికారికి, సిబ్బందికి సూచనలు జారీ చేసినారు. తదుపరి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీలలో (సి.యం.ఆర్) జరిగే విధానంపై వారి కార్యాలయములో సమీక్షా నిర్వహించిన పిదప, దెందులూరు మండలంలోని శ్రీ వెంకటసాయి రైస్ ట్రేడర్స్ తనిఖీ చేసి, రైతు భరోసా కేంద్రముల నుండి తీసుకొన్న ప్రభుత్వ ధాన్యమును, సక్రమముగా మిల్లింగ్ చేసి, నిర్ణిత కాలంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సివిల్ సప్లయిస్ వారికి ఇచ్చే విధానం మరియు మిల్లింగ్ చేసే విధానం, మిల్లులో గల సార్టెక్స్ మెషినరీ, బ్లెండింగ్ మెషినరీ, మిల్లు స్టోరేజ్, కెపాసిటీ, గొనె సంచులు అన్ని కూడా స్వయంగా చూసి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజు భార్గవి, జిల్లా పౌరసరఫరా అధికారి ఆర్.యస్.యస్. సత్యనారాయణ రాజు, ఇతర సిబ్బందికి తగు సూచనలు చేసి త్వరితగతిన మిల్లింగ్ చేసి సి.యం.ఆర్. డెలివరీ ఇవ్వవలసినదిగా సదరు మిల్లర్ను ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేయవలెనని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి ఆదేశించారని, ఆర్.యస్.యస్. సత్యనారాయణ రాజు, జిల్లా పౌరసరఫరా అధికారి, ఏలూరు వారు తెలిపియున్నారు. ఇందు విషయమై ఆర్. యస్. యస్.




సత్యనారాయణ రాజు, జిల్లా పౌరసరఫరా అధికారి, ఏలూరు వారు మాట్లాడుతూ జిల్లాలో 26 బియ్యం మరియు కందిపప్పు కౌంటర్లను సరసమైన ధరలకు ప్రజలకు ఇప్పటికే అందుబాటులోనికి తీసుకొని వచ్చియున్నామని, ప్రజలు సద్వినియోగం పరుచుకోవలెనని ధరలు నియంత్రణ కొరకు ప్రభుత్వం నిరంతరంగా పర్యవేక్షణ చేయుచున్నదని మరియు జిల్లాలో 99 రైస్ మిల్లులలో ఇప్పటికే 86 రైస్ మిల్లులు సి.యమ.ఆర్ డెలివరీ ఇచ్చియున్నదని, ఇంకను 13 రైస్ మిల్లులు డెలివరీ ఇవ్వవలసియున్నదని వాటిని మిల్లర్లతో మాట్లాడి త్వరితగతిన పూర్తిచేయుటకు ఏర్పాటు చేసియున్నామని తెలిపారు

## ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి. ధాత్రిరెడ్డి...




ఏలూరు, జూలై,24. ప్రభాతవార్త :ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా పి. ధాత్రిరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన ఆమెకు ఇన్ ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి యం. ముక్కంటి, ఏలూరు, నూజివీడు రెవిన్యూ డివిజనల్ అధికారులు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా అభివృద్ధి , సంక్షేమ పథకాలు, జిల్లాలో కొనసాగుతున్న కార్యక్రమాలు కొనసాగించుటకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ధాత్రిరెడ్డి కు జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఏలూరు తహశీల్దారు మురార్జీ, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## నిరుద్యోగులకు ఉద్యోగావకసాకోసం ప్రణాళిక సిద్ధంచేయాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం జూలై 24 ప్రభాతవార్త :జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా నైపుణ్యా అభివృద్ధి అధికారిని ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని యువతకు ఉద్యోగ కల్పనపై స్కిల్ డెవలప్మెంట్ అధికారితో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగాలు కల్పించేదిగా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. అందుబాటులో వున్న ప్రముఖ పరిశ్రమలు, కంపెనీలు యాజమాన్యాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి అవసరమైన సిబ్బంది వివరాలను సేకరించాలన్నారు. మన జిల్లాలో యువత ఎటువంటి ఉద్యోగాలు కోరుకుంటున్నారు, వారికి ఉన్న అర్హతలు ఏంటి అనే సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. అన్ని వివరాలను క్రోడీకరించి ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా నియామకాలను చేపట్టేందుకు రానున్న 15 రోజుల్లో జాబ్ మేళాను నిర్వహించి నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎ.కృష్ణారెడ్డి, నేషనల్ కెరీర్ సర్వీసెస్ ఎంప్లాయిమెంట్ యూత్ ప్రొఫెషనల్ ఎం.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.



వేలేరుపాడు-ప్రభాత వార్త :ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మరియు అదే గ్రామానికి చెందిన సరిపల్లి అభినవ్ కుమార్ (17) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ నెల 21 వ తేదీన తన స్నేహితులతో కలసి జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం బంధువుల ఇంటికి వచ్చిన అభినవ్ అక్కడి నుండి స్నేహితులని వదిలేసి మరో వ్యక్తి తో రాజమండ్రి వెళ్లాడు. రాజమండ్రి నుండి వస్తూ మార్గమధ్యలో అభినవ్ చలనం లేకుండా ఉన్నాడని జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి అజ్ఞాత వ్యక్తి తరలించాడు. అప్పటికే అభినవ్ మృతి చెందడంతో మృతదేహాన్ని వైద్యులు మార్చురీకి తరలించారు. తన కుమారున్ని ముత్యాలు అనే వ్యక్తి హత్య చేశాడనే అనుమానంతో ఆరోపిస్తూ వేలేరుపాడు పోలీస్ స్టేషన్లో మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసరావు తెలిపారు.

# రైతులకు రుణమాఫీ చేయాలి



- వేలాది ఎకరాల పంట నష్టం
- జగన్ 42 ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదు
- నడుం లోతు నీళ్లలో దిగి మాట్లాడిన షర్మిల

ప్రభాస్ వార్త.... ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించారు. ముంపు ప్రాంతాలను మునిగిన పొలాలను. చూశారు. ఎర్రకాలువ పొంగి 40 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఇప్పటికే రైతులు ఎకరాకు 12000 పైన ఖర్చు పెట్టారని రేపటి గురించి వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని షర్మిల అన్నారు. నాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 55 ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తిచేస్తే జగన్ తాను చేపట్టిన 42 ప్రాజెక్టులు కూడా గాలికి వదిలేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సమస్యలను పరిష్కరించాలని నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలని రాష్ట్రంలో కూడా రుణమాఫీ దిశగా ప్రయత్నాలు చేయాలని కోరారు. కాయ కష్టం చేసి పండించే రైతుకు నడుం లోతు నీళ్లు పొలాల్లో నిలిచిపోవడం తనని ఎంతగానో కదిలించిందని అందుకే తాను కూడా నీళ్లలో నిలబడి మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంట మురుగు కాలువలను నుపట్టించుకోకపోవడం వల్ల సమస్య తీవ్రంగా ఉందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. తాడేపల్లిగూడెం కాంగ్రెస్ నాయకులు షర్మిలకు ఘన స్వాగతం పలికారు.

# కేంద్ర బడ్జెట్ తో మెరుగైన ఆంధ్రప్రదేశ్ చూడగలం

- అన్ని రంగాలకు ఆర్థిక జీవం పోశారు
- మూలుగుతున్న వ్యవస్థలకు కొత్త ఊపిరి పోశారు
- ఏలూరు ఎంపీ మహేష్ కుమార్

ఏలూరు: జూలై 24: ప్రభాతవార్త : పోలవరం పూర్తి చేయడానికి వీలుగా కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేక ప్రస్తావన చేశారు. ఈ ప్రాజెక్ట్ ను సకాలంలో పూర్తి చేసేందుకు తమ సహకారం ఉంటుందంటూ ప్రకటించారు. గడిచిన ఐదు ఏళ్లుగా జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి వీలుగా ఎటువంటి నిధులు కేటాయించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధాని మోదీ చొరవతో కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా ఈ పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామంటూ విధాన ప్రకటన చేయడం అందరిని సంతృప్తి పరిచేలా చేసింది. వాస్తవానికి ప్రాజెక్ట్ నిర్మాణానికి వీలుగా గడిచిన ఎన్నికలో గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ. చంద్రబాబు తో సహా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ తో పాటు రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం అయ్యారు. కేంద్రంతో సంప్రదింపులు జరిపిన నేపథ్యంలో ప్రాజెక్ట్ కి తగినన్ని నిధులు కేటాయించాలంటూ కేంద్రం మీద ఒత్తిడి తీసుకువచ్చారు. దీనికి తలవొగ్గిన కేంద్రం బడ్జెట్ లో ప్రత్యేకించి నిధులు ఎంత ఇస్తామని చెప్పకుండా పూర్తి చేయడానికి సహకరిస్తామని సానుకూల ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో పోలవరం పనులు శరవేగంగా పుంజుకునేందుకు ఇప్పుడు అవకాశం చిక్కింది. ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ కి బడ్జెట్ లో అధిక కేటాయింపులు, నిర్మాణ పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్ర వార్షిక బడ్జెట్ లో సానుకూల సాంకేతాలు ఉన్నాయిని, రైతులు కలలు కంటున్నా పోలవరం పూర్తి కావడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పోలవరం పూర్తి చేయడానికి వీలుగానే కేంద్రం స్పందించడం హర్షనీయం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. కేంద్ర బడ్జెట్ 2024-25 పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక సదుపాయాలు మరియు సాంఘిక సంక్షేమం వంటి వివిధ అంశాలపై దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి గణనీయమైన కేటాయింపులు చేసింది.

**బడ్జెట్లో ప్రధాన కేటాయింపులు:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి అభివృద్ధికి 15,000 కోట్లు. ఈ కేటాయింపు ఆధునిక మౌలిక




సదుపాయాలు మరియు సౌకర్యాల స్థాపనలో, సమతుల్య పట్టణ అభివృద్ధికి భరోసా ఇస్తుంది. రాష్ట్ర వ్యవసాయం మరియు నీటి నిర్వహణకు కీలకమైన పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం 10,000 కోట్లు. ఈ ప్రాజెక్ట్ నీటిపారుదల కోసం తగినంత నీటి సరఫరాను నిర్ధారిస్తుంది, రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది. గృహాల కొరతను పరిష్కరించడానికి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో అదనపు గృహాల నిర్మాణానికి PM ఆవాస్ యోజన కింద

7వ పేజీలో

# రైతులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలి

## రైతు కార్యాచరణ సమితి అధ్యక్షులు పాతపాటి మురళి రామరాజు



భీమవరం జులై 24 ప్రభతవార్త :అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కార్యాచరణ సమితి అధ్యక్షులు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ పాతపాటి మురళి రామరాజు డిమాండ్ చేశారు. రైతు కార్యాచరణ సమితి సభ్యుల బృందం భీమవరం ,ఉండి నియోజకవర్గాల పరిధిలోని యనమదుర్రు డ్రైన్, ఉండి పంట కాలువ పరిధిలో వరద వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీ రామరాజు మాట్లాడుతూ మరో రెండు రోజులపాటు జిల్లావ్యాప్తంగా పర్యటించి రైతులకు సంబంధించిన నష్టాన్ని అంచనా వేస్తామని, అనంతరం తాము పరిశీలించిన విషయాలను జిల్లా కలెక్టర్,ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పంట కాలువలు, డ్రైనేజీలలో గుర్రపు డెక్క, తూడు ,కిక్కిస పెరిగిపోవడంతో చాలా ప్రాంతాలలో సార్వా పంట సాగు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ముంపు ప్రాంతాల పర్యటనలో రైతు కార్యాచరణ సమితి నాయకులు భూపతిరాజు సత్యనారాయణ రాజు, ముదుండి సత్యనారాయణ రాజు , గోపిశెట్టి మురళి కృష్ణారావు, సభ్యులు ఉన్నారు.

# చంద్రబాబు పరిపాలన దక్షతతో రాష్ట్రానికి అత్యధిక నిధులు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న అనుభవరం, పరిపాలన దక్షత వల్ల రాష్ట్రానికి అత్యధిక నిధులు తరలివస్తున్నాయని జిల్లా టీడీపీ నాయకులు పెనుమర్తి రామ్కుమార్, బొబ్బర రాజ్పాల్కుమార్లు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ఓట్లు వర్షం కూటమిపై కురిపిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక నిధులు కేటాయించారని బొబ్బర రాజ్పాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్కు పెనుమర్తి రామ్కుమార& అభినందనలు తెలిపారు. వెనుకబడిన ఎనిమిది జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లుక ఏటాయింపు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తీసుకోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, మండల టీడీపీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, చిట్రోజు లతాతాజీ, పాతూరి అంబేద్కర్, షేక్ యాకూబ్, బలుసు కిరణ్, నాయుడు శ్రీను, బాలబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కూరగాయల ధరలు...

### బేజారుతున్న వినియోగదారులు.



ఉండి. జులై24. ప్రభాతవార్త.:గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా కూరగాయల ధరలు కొండెక్కాయి. ఏ కూరగాయ ధర చూచిన గుండె గుబ్బేలమంటుంది. విపరీతంగా ధరలు పెరిగిపోవటం తో వినియోగదారులు బేజారు పోతున్నారు. ఏమి కొనాలో ఏం తినాలో అర్థం కాక వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. వ్యాపారస్తులకు మాత్రం అమ్మపోతే అడవి కొనకపోతే కొరివి అనే చందంగా ధరలు సంభవించాయి . టమాటా బెండ క్యారెట్ బంగాళదుంప చిక్కుడు వంకాయ దోసకాయ బీరకాయ ఉల్లిపాయ ఇలా ఏది చూసినా కేజీ రూ 50 రూపాయలు పై చిలుకు ధర పలకటంతో వాటిని ముట్టుకోవటం తోనే ధరల మండిపోతున్నాయని వినియోగదారులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంచి తో డబ్బులు తీసుకుని వెళ్లి జేబులో కూరగాయలు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, స్పందించి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా ప్రభుత్వం అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 87 ఇళ్లకు 7 టార్పలిన్లే ఇచ్చారు.

### కోయ మాదవరం గ్రామస్థుల ఆవేదన.



వేలేరుపాడు-ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం పెద్దవాగు చేసిన ప్రళయానికి కోయ మాధవరం కూడా బలైంది.సుమారు 300 గడప వుండే మాధవరం గ్రామం లో 87 ఇల్లు మునగగా అందులో 7 ఇళ్లకు మాత్రమే టార్పలిన్ లు ఇవ్వటం చాలా బాధాకరం అని అక్కడి ప్రజలు వాపోతున్నారు. కూరగాయలు కూడా ఆపేసారని భోజన వసతి ఏర్పాట్లు కూడా ఆపేసారని మేము ఎలా బ్రతకాలని అల్లూరినగర్, మాధవరం ప్రజలు అసహనానికి లోనవుతున్నారు.ప్రాజెక్ట్ వలన ఇల్లు, సామాన్లు కోల్పోయాం అని వండుకోవడానికి పాత్రలు కూడా లేవని టార్పలిన్ కూడా ఒక మంచం సరిపడా సైజు మాత్రమే ఉంటుందని వాపోతున్నారు. కూరగాయలు కూడా ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ తిరిగినా పంపట్లేదని కోయ మాధవరం ప్రజలు ఆరోపిస్తున్నారు. మాకు తక్షణమే భోజనం,టార్పలిన్,కూరగాయలు అందించాలని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అయ్యంకి జయంతి వేడుక



ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయాల ఉద్యమకారుడు స్వర్గీయ అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి స్థానిక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్ బాబు, తొలుత అయ్యంకి వెంకటరమణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనకు డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు నివాళులర్పిస్తూ ఆయన జీవిత విశేషాలను వివరించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# దేశం పార్టీ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

## - పోతుర్తి రామరాజు





నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందుహా నరసాపూర్ పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయిహా సమావేశం నరసాపురం పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరిహా రామరాజు గారు పాల్గొని ఈ విధంగా మాట్లాడారుహా తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఎప్పుడు సముచిత స్థానం గౌరవం ఉంటుందని తెలియజేశారు, రానున్న రోజుల్లో పార్టీ ఆదేశాన్ని అనుసరంగా అందరికీ సముచిత స్థానం కలిగే విధంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని తెలియజేశారు, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ఎప్పుడు పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేశారు . కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికారిక కన్వీనర్. సంకు భాస్కర్ నాయుడు పెంద్ర శ్రీనివాసు, అధికార అనంతరామారావు, పొన్నాల నాగబాబు, వాతాడి ఉమామహేశ్వరరావు నరసాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మౌలాలి ఖాన్, కొలచిన పద్మ, బస్వానీ నాగమణి, హుస్సేను, బుర్రహా చిన్నాయమ్మ,బర్రె మురళి,గుడాల సునీత,తిరుమణి హేమంత్ కుమార్, సంకరపు వెంకటేశ్వర్లు, కోరాడ పాపారావు, తుమ్మలపల్లి వెంకటనారాయణ,మావూరి ఆనంద్ కుమార్, మల్లాడి మూర్తి, గుడాల నాని, భూపతి బాబ్జి, జక్కం కాశి, నరసాపురం పట్టణతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# పొన్నపల్లి ఏటిగట్టును పరిశీలించిన సునీల్

ప్రభాతవార్త నరసాపురం: నరసాపురం పట్టణం పొన్నపల్లి ఏటిగట్టు, గంట్లమ్మ తాడి రేవు, స్మశాన వాటికను జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిడి సునీల్ నాయకర్ బుధవారం పరిశీలించారు. గోదావరి వరద ఉధృతిగా ఉన్న నేపథ్యంలో పొన్నపల్లి ప్రాంతంలో వర్షపు నీరు నిలవకుండా ఏర్పడిన...





స్వామి, పొన్నమండ యుగంధర్, కొప్పాడ కనకరాజు, తిరుమని శ్రీను, పొన్నాల పెద్దిరాజు, బర్రె జగదీష్, కోల సీతారాముడు, మోకా గణేష్ తదితరులు ఉన్నారు.



విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ను అమరావతిలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. నరసాపురం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రభాతవార్త నరసాపురం

## శిక్షా సప్తాహ్ - టి.ఎల్.ఎం.మేళా బెస్ట్

## ఆర్.జె.డి నాగమణి



## పీఎం లంక స్కిల్ కాలేజీలో అడ్మిషన్లు



# కేంద్ర బడ్జెట్ తో మెరుగైన ఆంధ్రప్రదేశ్ చూడగలం

# గోదారమ్మ శాంతించు.. తల్లి..!

## గోదావరి మాతకు పూజలు



# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



## సిపిఎం బృందం పర్యటన.వరద బాధితులు పరామర్శ



లావేటి సోంబాబు. కంచం వరప్రసాద్. లావేటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## గంధం శ్రీ రామకృష్ణ కు ఐ.క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ గా నియామకం



# నిత్యావసర వస్తువులు పంపిణీ



కాపవరం టీడీపీ ప్రెసిడెంట్ కారుమూరి శేషబాబు దానం నాగరాజు దానం దొరబాబు,పెద్దిశెట్టి భాస్కర రావు,చింతలపూడి ప్రసాద్ ,అధికారి రాజు పాల్గొన్నారు

## కలెక్టర్ ఆదేశాలతో కానూరులో ముమ్మరంగా డ్రైనేజ్ పనులు



## విద్యార్థులకు దాత పదివేలు విలువ గల నోట్ బుక్స్ పెన్నుల

# కేంద్ర బడ్జెట్ పై బీజేపీ హర్షం



# విద్యతోనే ఉన్నతికి చేరుకోవచ్చు....



# కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన లక్ష్మి రాణి

# విద్యతోనే బంగారు బాట వెయ్యగలం



# ఘనంగా కాటన్ దొర వర్ధంతి



ఆచంట (పోడూరు),జూలై-24, ప్రభాతవార్త: ఆచంట మండలం కొడమంచిలి గ్రామంలో కాటన్ మహాశయుని వర్ధంతి బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయతీ వద్ద కాటన్ విగ్రహం వద్ద ఆయనకు గ్రామ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కృష్ణా గోదావరి డెల్టాలో ఆనకట్టలు నిర్మించి సాగునీరు అందించిన ఘనత కాటన్ దొరకే దక్కుతుందని అన్నారు. కాటన్ దొర లేకపోతే ఈ రెండు ప్రాంతాలు ఇంకోలాగా ఉండేవని అన్నారు. ఆనకట్టలు నిర్మించి అపర భగీరధుడు అయ్యాడని కాటన్ దొర సేవలను ప్రశంసించారు.

## మురుగు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చేయాలి



పోడూరు, జూలై-24, ప్రభాతవార్త: మురుగు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేసారు. బుధవారం సి పి ఎం బృందం మండలంలో పలు గ్రామాలో పారిశుద్ధ్య తీరును పరిశీలించింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురిసిన వర్షాలు వల్ల నీరు నిలిచి పోయిందన్నారు. పోడూరు, పండితవిల్లూరు, పెనుమదం, గుమ్మలూరు, మట్టపర్రు గ్రామాలో ఇంకా పలు గ్రామాలో పల్లెవాడలో నీరు నిలిచి పోవటంవల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి ప్రణాంతక రోగాలు సోకే ప్రమాదం ఉందన్నారు. వెంటనే దళిత బి సి ఏరియాలో బ్లీచింగ్ చల్లాలని కోరారు. లేదంటే ఎవరైనా అనారోగ్యం పాలైతే అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాపాక వేంకటేశులు, కౌరు శ్రీనివాస్, జి. క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆకాంక్ష సాకారం కాబోతుంది



పోడూరు, జూలై-24, ప్రభాతవార్త: మాదిగ, వారి ఉప కులాల ఆకాంక్ష వర్గీకరణ కల సాకారం కాబోతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్ని బాబు మాదిగ అన్నారు. పాలకొల్లులో బుధవారం జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శరత్ మాదిగ అధ్వర్యంలో జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన నాయకత్వం అధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా స్థూప అవిష్కరణలు జరగాలని అన్నారు. ప్రతి గ్రామంలో నూతన కమిటీలు వెయ్యాలని అన్నారు. ఆ దిశగా ఎం ఆర్ పి ఎస్ ను బలోపేతం చేసే బాధ్యతలు సీనియర్ నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్న రాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పలివెల పైడియ్య మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు గరికిపూడి జేమ్స్ మాదిగ, జిల్లా ఎం ఆర్ పి ఎస్ మహిళా అధ్యక్షురాలు శెట్టుం జాన్సీ లక్షి మాదిగ, నియోజకవర్గ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు కాటూరి సువర్ణరాజు మాదిగ, పాలకొల్లు పట్టణ అధ్యక్షులు పసల బోసు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ రూరల్ మండలం అధ్యక్షులు సిద్ధుల గాంధీ మాదిగ, పట్టణ గౌరవ అధ్యక్షులు ఉల్లంపర్తి ప్రభాకర్ మాదిగ,తెన్నేటి పుష్పరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చిప్పాడవెంకటేష్ ని పరామర్శించిన వెల్ఫేర్ అసోసియేషన్

### జాతీయ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు.



ఉండి. జులై24. ప్రభాత వార్త : రాష్ట్ర బీసీ సంఘం వైస్ ప్రెసిడెంట్ చి ప్పాడ చంద్రశేఖర్ కుమారుడు జనసేన పార్టీ ఉండి కార్యదర్శి చి పాడ వెంకటేష్ బొటన వేలు తీవ్ర గాయం అయిన కారణంగా ఆలిండియా బిసి ప్రజా వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు వెంకటేష్ నివాసంలో బుధవారం పరామర్శించారు. వెంకటేష్ ఆరోగ్య స్థితిని తండ్రి చి ప్పాడ చంద్రశేఖర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్పెంటర్ పని చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అజాగ్రత్తగా ఉండకూడదని హితవు పలికారు. సంఘ కార్యక్రమాలు ఎలా ఉన్నాయని చంద్రశేఖర్ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సందర్భాలలోనైనా అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు .

## బౌ అండ్ యారో స్వచ్చంధ సంస్థ ఆధ్వర్యంలో గొర్రెల మందులు పంపిణీ.



వేలేరుపాడు-ప్రభాతవార్త :మండలంలోని రేపకగొమ్ము,శివకాశిపురం గ్రామాలకు చెందిన సుమారు 200 గొర్రెలకు " బౌ అండ్ యారో స్వచ్చంధ సంస్థ"ద్వారా జీలుగుమిల్లు ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ సాయి బుచ్చా రావు ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సాయి బుచ్చరావు మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలకు అనేక రకాల వ్యాధులు వస్తువుంటాయి.వాటిని గొర్రెలను మేకలను రక్షించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా అవసరం ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బౌ అండ్ యారో సీఈఓ మణికంఠ,కోర్డినటర్లు క్రాంతి కుమార్,తమ్మల్ల రఘు,శ్రీను,ఎల్ ఎస్ ఏ.రాజు, జె వి వో.ఏ వి వి సత్యనారాయణ,వి ఏ. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పోలీస్ స్టేషన్ సినిమా విజయానికి సహకరించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : సినిమా షూటింగ్‌లకు జంగారెడ్డిగూడెం ఎంతో అనుకూలంగా ఉందని, పరిసర ప్రాంతాల్లో సినిమాలు తీయవచ్చునని అనన్య చిత్రం డైరెక్టర్ బి.ప్రసాద్‌బాబు తెలిపారు. త్వరలో రిలీజు కానున్న సినిమా విశేషాలను ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, డైరెక్టర&, పీఆర్వో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. హీరో సుమన్ ప్రధాన పాత్రలో నూతన నటీనటులతో నిర్మాణం జరపనున్న దేవరకొండ పోలీస్ స్టేషన్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో స్థానిక అంబిక హెూటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఉక్కుర్తి దుర్గారావు, సీనియర్ జర్నలిస్ట్ కేఎస్.శంకరరావుతో కలిసి డైరెక్టర్ ప్రసాద్‌రాజు సినిమా విశేషాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మహిళల కిడ్నాప్, రియల్ ఎస&ఏటట్ మోసాల గురించి ఈ చిత్రంలో దర్శకుడు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తూ అన్నివర్గాలను అలరించే రీతిలో నిర్మించారని వివరించారు. సినిమా జంగారెడ్డిగూడెం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించారని తెలిపారు. హీరో సుమన్‌కు ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో తన సహజ శైలితో నటించారన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఉక్కుర్తి అంబిక పాల్గొన్నారు.

## భక్తులకు చికెన్ దమ్ బిర్యాని వితరణ



పోడూరు, జూలై-24, ప్రభాతవార్త: పెనుగొండ శ్రీ విజయ దుర్గ భవాని ఆలయం వద్ద ఆషాడ మాసం సందర్భంగా గురు భవాని పిల్లి శంకరం ఆధ్వర్యంలో 750 మందికి చికెన్ దమ్ బిర్యాని వితరణ చేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నక్కా వేదవ్యాస శాస్త్రి, పిల్లి శివయ్య, చవక నరసింహారావు, పిల్లి నాగభూషణం, పిల్లి చిన్న శంకరం, పిల్లి దుర్గమ్మ, వై కళ్యాణి ,అప్పాజీ, రేణుక, తెలంగాణ శీను తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక రకాలను ఊడ్చాలి .



అత్తిలి - జులై 24( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలోకొమ్మర , పాలూరు , తిరుపతిపురం గ్రామాల్లోని వరిచేలు ను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ప్రస్తుతం రైతులు స్వల్ప కాలిక రకాలు మాత్రమే వెయ్యాలని లేకపోతె దాళ్వా పంటకు ఆలస్యం అవుతుందని వ్యవసాయాధికారి టి కే. రాజేష్ తెలిపారు. అధిక వర్షాల వలన అత్తిలి మండలంలో 3200 ఎకరాలు ఊడ్చిన వారి పంట నీటిలో మునిగిపోయిందని అలాగే 120 ఏకరాలలో నారుమడులు నీరమునిగాయని తెలిపారు. నీట మునిగిన 5 రోజుల లోపు వరి నారు మడి నుండి నీటిని పూర్తిగా బయటకు తీసి, 5 సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా, ఒక కిలో యమ్ వో పి వేసుకోవడం వలన కొత్త ఆకు వచ్చి నాట్లు వేయడానికి అంది వస్తుంద ని చెప్పారు. మొక్క నిలదొక్కుకున్న తరువాత 1 గ్రా కర్బెండిజమ్ లేదా 2 గ్రా కర్బెండిజమ్ మాంకొజేబ్ మిశ్రమము పై పాటుగా పిచికారీ చేసినచో తెగుళ్ళ బెడద తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయాధికారి తో పాటు విఆర్ఓ లు కొండ బాబు,రామ కృష్ణ,ఉషా దేవి,విఎ ఎ లు సాహిత్య , భరత్ , రైతులు పాల్గొన్నారు .

## పాలి లో మిషన్ శక్తి కార్యక్రమం.



అత్తిలి - జులై 24( ప్రభాత వార్త ):అత్తిలి మండలం పాలి ఉన్నత పాఠశాలలో 100 రోజులు మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా, భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 18 సంవత్సరాల నిండకుండా ఆడపిల్లకు 20 సంవత్సరాలు నిండకుండా మగ పిల్లవాడికి పెళ్లి జరగకుండా చూడాలని అలా జరిగితే బాల్య వివాహ నేరంగా పరిగణిస్తారని , భాద్యులకు జైలు శిక్ష విధించబడుతుందని అత్తిలి పర్యవేక్షకురాలు కే. కుమారి అన్నారు. బాలలను వెట్టి చాకిరీ చేయించుకున్న చట్టరీత్యా నేరం అని పిల్లలను చదివించాలని సూపర్వైజర్ కుమారి అన్నారు. బాల్య వివాహాలు జరిగినట్లయితే సమాచారం ఐసి డి ఎస్ కార్యాలయం కు గానీ,సమీప అంగన్వాడీ కేంద్రానికి గాని తెలియజేయాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో పాలి పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి వర్కర్స్ , హెల్త్ సిబ్బంది ,మహిళా పోలీస్ ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసాపురం ఎంపిడిఓ మృతికి సంతాపం.



అత్తిలి - జులై 24: ( ప్రభాత వార్త ):తణుకు మండల పరిషత్ కార్యలయం వద్ద నరసాపురం ఎంపిడివో ఎం.వెంకట రమణారావు మృతికి సంతాపం తెలిపారు. . ఈ సందర్భముగా ఎంపిడివో డి.శ్రీలలిత మాట్లాడుతూ మృతి చెందిన ఎంపీడీవో వెంకట రమణారావు ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జోహార్ ఎంపిడీవో వెంకట రమణారావు అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తమ్మిలేరు నుండి నీరు విడుదల



చాట్రాయి, జూలై 24, ప్రభాతవార్త : తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి మంకొల్లు లాకులు వద్ద నీటిని తెలుగుదేశం పార్టీ నాయకుడు బొట్టు లక్ష్మణరావు బుధవారం విడుదల చేశారు. తమ్మిలేరులో సరిపడినంత నీరు రావడంతో చెరువులు నింపుకునేందుకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఆదది తమ్మిలేరుకు పుష్కలంగా నీరు వచ్చిందని తమ్మిలేరు ఆయకట్టు రైతులు ఆనందం కనపడుతోందని ఆయన చెప్పారు. తమ్మిలేరు ఆయకట్టు పరిధిలో రెండు పంటలకు డోకా లేకుండా పంటలు పండే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. చెరువులలో నీటిమట్టాన్ని చూసుకొని ఐకట్టు పరిధిలో ఉన్న చెరువులన్నీ నింపేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లినేనిమదు,చిట్టి బొమ్మ గంగరాజు టీడీపీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు బాధితులకు నిత్యవసరాలు పంపిణి



వేలేరుపాడు-ప్రభాతవార్త :మండలంలోని మేడేపల్లి, అల్లూరు నగర్, కమ్మరిగూడెంలలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెదవాగు ప్రాజెక్టు ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ పెదవాగు ప్రాజెక్టు వల్ల అల్లూరి నగర్, మేడేపల్లి, కమ్మరిగూడెం గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం మంగళవారం వరకు అన్ని సదుపాయాలు కల్పించిన బుధవారం నుండి తమను పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని నాయకుల్ను తెలిపారు. తమకు పునరావాసం కల్పించకపోతే మరో దిక్కు లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారని భాజపా నాయకులు తెలిపారు. పెదవాగు ప్రాజెక్ట్ ముంపు వల్ల తమ ఇళ్లన్ని పునాదులతో సహా కదిలిపోయాయి అని తెలిపారని తెలిపారు. తక్షణం ఈ మూడు గ్రామాలను ప్రభుత్వం మానవ త దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, రేపాక గోపాలం,సుబ్బారెడ్డి, పైడిమర్ల కోటిరెడ్డి, తపన ఫౌండేషన్ సభ్యులు బద్దుల శివరాం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహకాప్రాంతంలో విద్యుత్ సమస్య రాకూడదు :కలెక్టర్



భీమవరం జూలై 24 ప్రభాతవార్త :గోదావరి పరివాహక ప్రాంత మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫ్లడ్ ప్రత్యేక అధికారి మరియు ఈపీడీసీఎల్ విశాఖపట్నం జనరల్ మేనేజర్, ఈపీడీసీఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో సమావేశమై గోదావరి వరద, విద్యుత్ చర్యలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నది వరద పోటు కారణంగా పరివాహక ప్రాంత గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అవసరమైన మెటీరియల్, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఈపీడీసీఎల్ జనరల్ మేనేజర్ కు సూచించారు. అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, ప్రస్తుతం వరద ప్రవాహం తగ్గుముఖం పడుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గోదావరి ప్రవాహం పెరిగి అవసరమైతే పగలు పూట విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి, రాత్రిపూట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన అన్ని పాయింట్లులో సిబ్బందిని నియమించడం జరిగిందని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఫ్లడ్ ప్రత్యేక అధికారి మరియు ఈపీడీసీఎల్ విశాఖపట్నం జనరల్ మేనేజర్ పి.ఎస్.ఎస్.వి రామ్మూర్తి, ఈపీడీసీఎల్ భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.

## వ్యక్తిగత సమాచారాలను ఎవరితో పంచుకోవద్దు..

### డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి అన్నారు.



భీమవరం జులై 24 ప్రభతవార్త :వ్యక్తిగత సమాచారాలను ఎవరితో పంచుకోవద్దని, మిమ్మల్ని వేధింపులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటిపి నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ వివరాలను అపరచితులకు ఇవ్వవద్దని, సెల్ ఫోన్ లో వచ్చే అనవసరమైన లింక్స్ ను ఓపెన్ చేయడంతోనే ఇటువంటి ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్ లైన్ వేదింపులకు గురి చేస్తుంటే పోలీసులకు పిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. టూ టౌన్ సిఐ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మోసపూరిత రుణ యాప్ ల నుంచి సురక్షింతంగా ఉండాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఒక ప్రాంతం ఒక దేశం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఈ మోసాలు జరుగుతున్నాయని, మోస పోయిన వారు 1930 నెంబర్ కు కాల్ చేయాలని, దీనిని చేదించాలంటే ప్రజలంతా పోలీసులకు సహకరించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు అవగాహన పోటీలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెంటే హరినాథ్ బాబు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. వన్ టౌన్ ఎస్సై వెంకటేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ శ్రీరామచంద్ర మూర్తి, ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డా కవల నాగేశ్వరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ కే రాఘవ, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు రెడ్ క్రాస్ శుభ్రత కిట్లు పంపిణి.



అత్తిలి - జులై 24 ( ప్రభాత వార్త ):తణుకు మండలం దువ్వ, కోనాల గ్రామాల్లో వయ్యేరు ఉప్పొంగి ప్రవహించడం తో ఇళ్లల్లోకి నీరు రావడంతో నిరాశ్రయులైన కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగమణి , పశ్చిమ గోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మంతెన శివరామ బద్రి రాజు ఆదేశాల మేరకు 65 కుటుంబాలకు తణుకు తాసిల్దార్ ముక్తేశ్వరావు చేతుల మీదుగా పరిశుభ్రత కిట్లు క్రింద 5 స్నానపు సబ్బులు , 5 బట్టల సబ్బులు, 4 బ్రష్ పేస్టులు 2 సేవింగ్ లేజర్లు, మరియు 18 సానిటరీ నాప్కిన్లు కిట్టు అందచేశారు. ఈ కార్యక్రమం దువ్వ , కోనాల గ్రామ విఆర్వోలు పశ్చిమ గోదావరి జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి మల్లేశ్వరరావు, తణుకు ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజర్ కారుమంచి యోహాను రెడ్ క్రాస్ వాలంటీర్స్ రామ్ చరణ్ , బోస్,తేజస్వ,ధన,బలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పితామహుడు అయ్యంకి జయంతి.



అత్తిలి - జులై 24 ( ప్రభాత వార్త ):గ్రంధాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134 వ జన్మ దినాన్నితణుకు పురుషుల శాఖా గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించారు. వెంకట రమణయ్య విగ్రహ దాత వావిలాల సరళా దేవి ఆధ్వర్యంలో పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి కె సుగుణ కుమారి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం ను అయ్యంకి ప్రారంభించి దేశ ప్రజలలో స్వాతంత్ర పోరాటానికి బాట వేశారన్నారు. సరళా దేవి వెంకట రమణయ్య జీవిత విశేషాలు వివరించారు, ఆయన స్ఫూర్తితో, ఉద్యమాలతో భారత దేశం లో ఎన్నో గ్రంథాలయాలు ఏర్పాటు అయి ఎందరికో పాఠకులకు ఆదర్శం అయినాయని అన్నారు. ఆయన త్యాగాలను గుర్తించి భారత ప్రభుత్వం 1972 లో పద్మశ్రీ అవార్డు ఇచ్చారని, గ్రంథాలయ విశారద, గ్రంథాలయ పితామహుడు అని, గ్రంథాలయ వ్యవ్యస్థాపన చార్యులు అని అనేక బిరుదులతో ఆయన ను సత్కరించారని తెలిపారు. యువత గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు సితారై , కౌరు వెంకటేశ్వరరావు , ఆర్కెస్ట్రా రాజు, నక్కా రామారావు, వి రామకృష్ణ, కె జ్యోతి, కళాంజలి రమణీ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన ముంపు -స్వల్ప కాలిక రకం సామూహిక నారుమడి పరిష్కార మార్గాలు



పెనుమంట్ర, జూలై-24, ప్రభాతవార్త: ఈ నెల 18 నుండి కురిసిన ఎడతెరిపి లేని వర్షాలకు ముంపునకు గురైన వరి . పంటలను పరిశీలించారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ పరిశోధనా సంచాలకులు డా.పి.వి.సత్యనారాయణ అసోసియట్ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్, డా. టి.శ్రీనివాస్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, ఏరువాక కేంద్రాలు, కె.వి.కె శాస్త్రవేత్తలు మరియు జిల్లా వ్యవసాయ అధికారుల తోకూడిన బృందం బుధవారం ముంపు ప్రాంతాలలో పర్యటించి రైతులకు తదుపరి కార్యాచరణ గురించి తెలియజేశారు. ప్రధానంగా స్వర్ణ, సంపద స్వర్ణ, పి.ఎల్.ఎ 1100, పి ఆర్ 126 లాంటి రకాలను సాగుచేసినట్టుగా తెలియజేశారు. చాలా విస్తీర్ణంలో ముంపు తీవ్రంగా ఉండి, ఇంకా నీరు బయటకు పోయే అవకాశం లేని దాని వల్ల వేసిన పంట దెబ్బతిని మళ్లీ నారు పోసుకోవలసిన అవసరం ఉండొచ్చని బృందం అభిప్రాయపడింది. గోదావరి మండలానికి అనువైన స్వల్పకాలిక రకాలైన ఎం.టి.యు 1010, ఎం.టి.యు 1156, ఎం.టి.యు 1153 మరియు ఎం.టి.యు 1293 లేదా పి ఆర్ 126 లాంటి రకాలను గ్రామంలో నీళ్ళు లాగేసిన మెరక మళ్ళను గుర్తించి, ఆ మళ్ళలో దెబ్బతిన్న ప్రాంతానికి సరిపడా సామూహిక నారుమడి వేసుకుంటే, నీరు ఇంకా లాగని పొలాలకు కూడా ఉపయోగ పడుతుందని బృందం సూచించింది. ఈ స్వల్పకాలిక రకాలు వేసుకోవడం వల్ల దాళ్వా వరిసాగుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఎం.టి.యు 1156, ఎం.టి.యు 1153 రకాల విత్తనం కొంతమేర మారుటేరు పరిశోధనా స్థానంలో అందుబాటులో ఉన్నదని, ఈ విత్తనాల కొరకు విత్తన అధికారి అయిన డా. జె. దయాళ్ ప్రసాద్ బాబు ను 9490913434 నంబర్ లో సంప్రదించాలని కోరారు. వివరాలకు ఎం.టి.యు 1293 విత్తనం కొరకు డా. సత్య ప్రియలలిత, ఘంటసాల వారిని 92488 38628 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు. రెండు, మూడు రోజుల ముంపుకు గురై నీరు లాగేసే పొలాలలో చేను త్వరగా నిలదొక్కుకోవడానికి 20 కిలోల పొటాష్, 20 కిలోల యూరియాను నీరు లాగేసిన తరువాత చేనుకు వేయాలని సూచించారు.

## నేడు పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యాన పత్రీజీ ద్వితీయ ఆరాధన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పిరమిడ్ ధ్యాన అవగాహన, ఆదరణ, వ్యాప్తికి ఎందరికో ధ్యాన మార్గం చూపిన పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ ద్వితీయ ఆరాధన ఈ నెల 25న మధ్యాహ్నం స్థానిక శేషాద్రి నగర్‌లోని గౌరీ సుభద్ర పరిమిడ్ ధ్యాన మందిరంలో పిరమిడ్ ట్రస్ట్, స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగనున్నదని ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు కాకి రామకృష్ణ, తటవర్తి కృష్ణ బుధవారం మీడియాకు తెలిపారు. సామూహిక ధ్యానం, పత్రీజీ జీవిత విశేషాలతో కూడిన దృశ్య, శ్రవణ, చిత్రమాలిక ప్రసారం ఉంటుందని తెలిపారు. ధ్యానులు, ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని ఆహ్వానించారు.

# ఘనంగా కాటన్ దొర వర్ధంతి



కొయ్యలగూడెం ప్రభాతవార్త జూలై 24 : కాటన్ దొర అంటే గోదావరి పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి ప్రజలకు తెలియని పేరు కాదు. ఉభయ గోదావరి జిల్లాలో నిర్మించినటువంటి ఆయకట్టు. విధానంతో నీటిని నిలవచేసి పంటలు అభివృద్ధికి కృషి చేసినటువంటి అపర భగీరధుడు సర్దార్ కాటన్ దొర అని ఏఈ భాస్కరరావు అన్నారు. కోయిలగూడెం బంధకట్టు ఉపకార్య లయం వద్ద ఏఈ భాస్కరరావు ఆధ్వర్యంలో కాటన్ దొర వర్ధంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ కాటన్ దొర చేసినటువంటి డ్యాములు నిర్మించడం వల్ల ఈరోజు ఉభయగోదావరి జిల్లాలలో వ్యవసాయానికి ,తాగునీరు కు ఎటువంటి ఇబ్బందులు లేవని సర్దార్ ను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచే పాఠాలు నేర్పిస్తోంది!




సాధారణంగా సర్పంచ్ అంటే గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు చూసుకుంటారు. అయితే, మధ్యప్రదేశ్, బాలాఘాట్ జిల్లాలోని ఖర్గోన్ గ్రామ సర్పంచ్ మీనా బిసెన్ ఒకింత ప్రత్యేకం. ఎందుకంటే, సగ్రామ పనులతో పాటు తనే నేరుగా గ్రామంలోని పిల్లలకు చదువుచెప్పే బాధ్యతనూ తీసుకున్నారు. పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలని ఉచిత శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు.

మీనా ఇంగ్లీష్, సోషల్‌వర్క్‌ల్లో ఎం.ఎ, బిఇడి, కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పిజి డిప్లొమాలు పూర్తిచేశారు. అలా ప్రభుత్వ పాఠశాలల్లో 16 ఏళ్ల టీచర్‌గా పనిచేసిన అనుభవమూ ఉందామెకు. అయితే, 2022లో తన స్వగ్రామమైన ఖర్గోన్‌లో సర్పంచ్‌గా పోటీచేసి గెలిచారు మీనా. అందుకోసం ఉద్యోగాన్ని వదిలేయాల్సి వచ్చినా, తనకు ఎంతో ఇష్టమైన టీచింగ్‌ను మాత్రం వదిలి పెట్టాలనుకోలేదు. అందుకే, గ్రామంలోని 70 మంది పిల్లలకు ఉచితంగానే ఇంగ్లీష్ బోధిస్తున్నారు.



వాళ్లలో స్కూల్, కాలేజీ విద్యార్థులూ ఉన్నారు. నా క్లాస్‌లో అందరికంటే చిన్నదైన శివాయా అనే పాప నాకు చాలా ప్రత్యేకం. వాళ్ల అమ్మ గతంలో నా విద్యార్థినే అంటారు మీనా. ఏది ఏమైనా చదువుకున్న మహిళలు పదవుల్లో ఉంటే గ్రామాలైనా, దేశాలైనా మరింత ముందడుగు వేస్తా అనే లాంటి వాళ్లే ఉదాహరణ కదా!

# రికార్డుల మహిళ ఆర్థికమంత్రి నిర్మలమ్మ



**మహిళలే పాలించిన, పాలిస్తోన్న దేశాలకు ఆ ఘనత లేదు..ప్రపంచాన్ని శాసిస్తోన్న అగ్రరాజ్యాలకీ ఆ చరిత్ర దక్కలేదు. కానీ మన భారతావని మాత్రం ఆ రికార్డు సృష్టించింది. అందుకు కారణమయ్యారు.. మన ఆర్థిక మంత్రి.. నిర్మలా సీతారామన్. వరుసగా ఏడోసారి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళా మంత్రిగా రికార్డును సొంతం చేసుకున్నారు. అంతేనా.. ఈ సారి బాలికలూ మహిళల సంక్షేమం, సాధికారతకి రూ.3 లక్షల కోట్లు కేటాయించారు.**

కోట్లాది భారతీయుల భవితను తెలిపే కేంద్ర పద్దును ఏడోసారి (మధ్యంతర బడ్జెట్‌తో కలిపి) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. మధ్యంతర బడ్జెట్‌తో కలిపి వరుసగా ఆరుసార్లు ప్రవేశపెట్టిన రికార్డు మొరార్జీ దేశాయ్‌ది కాగా, తాజా బడ్జెట్‌తో దాని దాటేశారు నిర్మలమ్మ. ప్రపంచంలోనే ఈ ఘనతను సొంతం చేసుకున్న తొలి మహిళా ఆర్థికమంత్రి కూడా. వివిధ దేశాల్లో క్రిస్టియా ఫ్రీలాండ్(కెనడా), మార్గరెట్ థాచర్ (యుకె), ఏంజెలా మెర్కెల్ (జర్మనీ), జెసిండా అర్డెర్న్ (న్యూజీలాండ్)లు కూడా బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు కానీ మన నిర్మలమ్మ రికార్డు ఎవరికీ లేకపోవడం విశేషం.



**ఈసారి బడ్జెట్‌లో..** శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు వర్కింగ్ విమెన్ హాస్టళ్లు, క్రెచ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం.. ఆ సంస్థలతో కలిసి పనిచేస్తుందని చెప్పారు నిర్మల. మహిళలకు నైపుణ్య కార్యక్రమాల్నీ, వాళ్ల నిర్వహించే ఎస్‌హెచ్‌జి సంస్థలకు మార్కెటింగ్ సదుపాయాల్నీ ఏర్పాటు చేస్తామనడం శుభవార్తే.

**ఉద్యోగ జీవితం !..** నిర్మలమ్మ స్వస్థలం తమిళనాడులోని మదురై. తండ్రి నారాయణన్ సీతారామన్ రైల్వే ఉద్యోగి. తిరుచిరాపల్లిలో డిగ్రీ చేశారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఎ, ఎకనామిక్స్‌లో ఎంఫిల్ చేశారు. అక్కడే పరిచయమైన పరకాల ప్రభాకర్‌ను వివాహం చేసుకుని తెలుగింటి కోడలయ్యారు. లండన్‌లోని హాబిటాట్ దుకాణంలో సేల్స్ పర్సన్‌గానూ పనిచేశారు. తరవాత అగ్రికల్చరల్ ఇంజినీర్స్ అసోసియేషన్, ప్రైస్‌వాటర్‌హౌస్ కుపర్స్ బిబిసి వరల్డ్ సర్వీస్‌ల్లో పలు హోదాల్లో పనిచేశారు.

**రాజకీయాల్లో...** 2008లో భాజపాలో చేరిన నిర్మల అనతి కాలంలోనే ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి అయ్యారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతో కేంద్ర సహాయమంత్రిగా నియమితులయ్యారు. 2014లో ఎపి, 2016లో కర్ణాటకల నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎంపికయ్యారు. 2017లో భారత రక్షణమంత్రిగా పనిచేశారు. ఇందిరాగాంధీ తరవాత ఆ పదవిని చేపట్టిన రెండో మహిళ నిర్మల. 2019లో దేశ ఆర్థికమంత్రిగా నియమితులయ్యారు. పూర్తికాలం ఆ పదవిలో కొనసాగిన మొదటి మహిళ కూడా. మోడీ 3.0 ప్రభుత్వంలో మరోసారి ఆర్థికమంత్రిగా ఆ పదవిని అలంకరించారు. నిరంతరం లెక్కలూ పద్దులతో మునిగి తేలే నిర్మలమ్మకు ప్రయాణాలు, ట్రెక్కింగ్, సంగీతం, వంట చేయడం అంటే మహా ఇష్టమట.

**మరిన్ని ప్రత్యేకతలు :** మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయమంటే నా దగ్గర అంత డబ్బులేదని సున్నితంగా చెప్పారు నిర్మలమ్మ. తోటి ప్రయాణికులెవరినీ ఇబ్బంది పెట్టకుండా ఈ మధ్య మెట్రోలో నిలబడే ప్రయాణించిన సాధారణ పౌరురాలు. ఆ వీడియో వైరల్ అయ్యింది. కూతురు వాఙ్మయి వివాహాన్ని అతి కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో జరిపించిన నిరాడంబరశీలి. రక్షణశాఖ మంత్రిగా బెంగళూరుకి వెళ్లి నప్పుడు ఎస్పీ ఆఫీసులో మీటింగ్ ముగిశాక ఎదురుగా ఉన్న హోటల్‌కి నడుచుకుంటూ వెళ్లి భోజనం చేసిన అసామాన్యురాలు. బ్రిటిష్ కాలం నుంచీ వాడుకలో ఉన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని తీసుకొచ్చే లెదర్ సూట్‌కేస్‌ను మార్చి 'బహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌కి శ్రీకారం చుట్టిన సృజన పరురాలు. దీనిపై జాతీయ చిహ్నాన్ని ఏర్పాటుచేసి భారతీయ సంస్కృతికి తెరతీశారు. 2021లో కరోనాని దృష్టిలో పెట్టుకుని డిజిటల్ బడ్జెట్ విధానాన్నీ తీసుకొచ్చారు. ఇందులో భాగంగా ఓ యాప్‌నూ విడుదల చేసిన ఆధునిక మహిళ. సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకేసారే ప్రవేశపెడతారు. కరోనా కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు 2021లో విడతలవారీగా అనుబంధ పద్దులను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ప్రతిసారీ టస్సర్, కంచి, సంబల్‌పూర్ ఇలా చేనేత చీరల్నే కడుతూ ఆ రంగాన్ని ప్రోత్సహించిన సంప్రదాయవాది. ఫోర్బ్స్ మ్యాగజీన్ శక్తిమంతమైన మహిళల్లో వరుసగా ఐదుసార్లు నిలిచిన ఘనతా ఆమెదే. 2020-21 బడ్జెట్‌కోసం 162 నిమిషాలపాటు సుదీర్ఘంగా ప్రసంగించిన రికార్డూ నిర్మలమ్మదే.

# ఈ తరం మెచ్చే నగలు



ఫ్యాషన్ దుస్తులతోపాటూ జ్యువెలరీలోనూ కొత్త ట్రెండ్స్ ఫాలో అవ్వాలనుకుంటున్నారా.. అయితే మార్కెట్లో మెరిసిపోతున్న ఈ సరికొత్త నగల్ని ప్రయత్నించి చూడండి. అద్భుతమైన నగిషీలతో దేవుడి ఉంగరాలూ, అదిరిపోయే డిజైన్లతో పూసల పెండెంట్లూ ఆకట్టుకునే మెడల్లతో రుద్రాక్షల బ్రేస్‌లెట్లూ.. ఈ తరం మనసును దోచేస్తున్నాయి.

## దేవుళ్ల ఉంగరాలు..

**అమ్మమ్మల** నుంచి అమ్మాయిల వరకూ అందర్నీ మెప్పించే నగలేవైనా ఉన్నాయా అంటే.. అవి కచ్చితంగా టెంపుల్ జ్యువెలరీనే. హారాల దగ్గర్నుంచి గాజుల వరకూ ప్రతిదాంట్లోనూ కనిపించిన ఈ టెంపుల్ థీమ్. నగల ప్రియుల్ని బుట్టలో పడేస్తూ ఈ మధ్య చేతి ఉంగరాల్లోకీ చేరిపోయింది. అప్పట్లో చిన్న డిజైన్లలో కనిపించే దేవుళ్ల చిత్రాలు.. ఇప్పుడు చక్కటి నగిషీలూ, రత్నాల మెరుపులతో అచ్చంగా దేవుడి విగ్రహ రూపాల్లా వస్తున్నాయి. లక్ష్మీదేవి, వేంకటేశ్వరస్వామీ, శివపార్వతులూ.. ఇలా ఎందరో దేవుళ్ల రూపాలతో వజ్రాలూ, కెంపులూ, పచ్చలూ, నీలాల రాళ్ల చమక్కుల్ని జత చేసుకుని కనువిందు చేస్తున్నాయి. ఆడవాళ్లతోపాటు మగవాళ్లకూ వీటిల్లో రకరకాల డిజైన్లు దొరుకుతున్నాయి. అనుక్షణం తమ ఇష్టదైవాన్ని స్మరించుకునేవాళ్లు ఈ టెంపుల్ థీమ్ ఉంగరంతో ఆ దేవుడి రూపాన్ని కళ్లముందుకు తెచ్చుకోవచ్చు.



## రుద్రాక్షల బ్రేస్‌లెట్ !

**భగవంతుడికి** ప్రతిరూపమని చెబుతూ కొందరూ, వాటిని ధరించడం వల్ల ఆరోగ్యమంటూ మరికొందరూ.. ఇలా రకరకాల నమ్మకాలతో రుద్రాక్షల్ని ధరిస్తారు. అలాంటివారిని దృష్టిలో పెట్టుకుని ఎంతో పవిత్రంగా భావించే ఆ రుద్రాక్షల్ని- మామూలు దారానికి కట్టుకునే బదులు విలువైన బంగారు నగల్లో తీసుకొస్తే ఎలా ఉంటుంది. అనుకున్నారేమో తయారీదారులు చిన్న చిన్న బంగారు రుద్రాక్షల లాకెట్లతోపాటూ బ్రేస్‌లెట్లనీ తీసుకొచ్చేశారు. ఈ తరానికి నచ్చేలా ట్రెండీ డిజైన్లలో వీటిని తయారుచేస్తున్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా స్వస్తిక్, ఓం, త్రిశూలం లాంటి గుర్తుల్నీ బ్రేస్‌లెట్లకి జత చేస్తున్నారు. మిగతా వాళ్ల సంగతేమోకానీ దైవభక్తి ఉన్నవాళ్లకు బహుమతిగా ఈ రుద్రాక్షల బ్రేస్‌లెట్‌ని అందించారంటే కచ్చితంగా అది వారికి అపురూపమైన కానుకే అవుతుంది.





## పూసల పెండెంట్లు!

**బంగారమేంటీ..**రత్నాలేంటీ. పూసలేంటీ.. అన్నీ నగల్లో భాగం కావాల్సిందే, అమ్మాయిల మెడని చుట్టి అందాల ఆభరణంగా మారాల్సిందేనంటూ డిజైనర్లు సరికొత్త జ్యువెలరీని తీసుకొస్తుంటారు. అందులో భాగంగా కొత్తగా డిజైన్ చేసినవే ఇక్కడున్న ఈ పూసల పెండెంట్లు. అందమైన బంగారు డిజైన్ల వెనక రంగు రంగుల పూసల వరసల్ని జోడిస్తూ.. లాకెట్నునే చక్కని కళా చిత్రంలా తీర్చిదిద్దుతున్నారు.













రాధాకృష్ణులూ, నెమళ్లూ, పువ్వులూ, చెట్లూ.. ఇలా బోలెడన్ని డిజైన్లతో ఉండే ఈ లాకెట్లకు బ్యాక్‌గ్రౌండ్‌లో మెరిసే రాళ్ల పూసలు సరికొత్త అందాన్ని తీసుకొస్తున్నాయి. కొంచెం సంప్రదాయంగానూ, మరికొంచెం ట్రెండీగానూ కనిపించే ఈ పెండెంట్లని ఎక్కువగా బీడ్స్ హారాలకు వేసుకుంటున్నారు. అటు బంగారమూ ఇటు పూసలూ కలగలిసి పోతూ మెరిసే ఈ నగలు- తక్కువ బంగారంతోనే ఓ చక్కని ఆభరణం చేసుకోవాలనుకునేవారికి తప్పక నచ్చేస్తాయి.

# మహిళలే త్వరగా కోలుకుంటారు !



ఏదైనా చిన్న దెబ్బతగిలినా పట్టించుకోకుండా పనిచేసే అమ్మని మనం చాలా సార్లే చూసుంటాం. తనే కాదు, మహిళలు చాలామంది ఇలానే చేస్తుంటారు. ఈ విషయాన్ని సాదాసీదాగా చెప్పడం లేదు. మగవారితో పోలిస్తే, ఆడవాళ్లు వేగంగా గాయల నుంచి కోలు కోగలుగుతారని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందుకు కారణం మనలోని హార్మోనులే. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, గాయాలు త్వరగా మానేలాచేస్తాయట.

# మంచి అలవాట్లతో మెదడుకు ఆరోగ్యం

వృద్ధ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నా మయస్సు 55 ఏళ్ళు నా భర్తకు 58 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా నా మెదడు చురుకుదనం తగ్గిపోతోంది. ముఖ్యమైన విషయాలు కూడా కొన్ని మరచిపోతున్నాను. స్టౌ మీద పాలు పెట్టి మరచిపోవడం నిత్యకృత్యంగా మారిపోయింది. నేను ప్రభుత్వ శాఖలో ఉన్నత ఉద్యోగం చేస్తున్నాను. మావారు ప్రొఫసర్‌గా పనిచేస్తున్నారు. పిల్లలు ఇద్దరూ బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నారు. నేను, నా భర్త ఇద్దరం ఒకే ఊరిలో ఉద్యోగం చేస్తున్నందున ఒకే ఇంటిలో ఉన్నాము. ఇంటి పని చేయడానికి పని మనిషి ఉన్నప్పటికి వంట నేనే చేస్తుంటాను. ఒకోసారి కాఫీలో చెక్కర కలపడం, కూరల్లో ఉప్పు వేయడం మరచిపోతుంటాను. మావారు మంచివారు కాబట్టిఅన్ని సర్దుకుంటారు. అవసరం అయితే ఆయన కలుపుకుంటారు. అయితే ఈ వయస్సులోనే నేను ఎందుకు అంతలా మరచి పోతున్నానో అర్థం కావడం లేదు. మా అమ్మ 70 ఏళ్ళ వయసులో కూడా అన్ని గుర్తు పెట్టుకునేది. ఆమె చనిపోయినప్పటికి మా నాన్న అన్ని పనులు చేసుకుంటున్నారు. ఆయనకు ఇప్పుడు 81 సంవత్సరాలు. మా నాన్నమ్మ కూడ చాల చక్కగా ఉండే వారు. అయితే నాకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. ఇటీవల డాక్టరుకు చూపిస్తే ఒత్తిడి తగ్గించుకుంటేమంచిదని సలహా ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగంపైగా అధికారిగా ఉన్నందున ఒత్తిడి తప్పదు. ఒక్కోసారి రాత్రుల్లో నిద్రకూడ పట్టడం లేదు. ఏడాది క్రితం కొంత రక్తపోటు ఎక్కువగా ఉన్నట్టు డాక్టరు గుర్తించి మందులు రాసిచ్చారు. మావారు ప్రతి విషయాన్ని సులభంగా స్వీకరిస్తారు. నేను అలా ఉండలేకపోతున్నాను. ఈ దశలో మెదడును చురుగ్గా యవ్వనంలో ఉన్నంత చైతన్యవంతంగా ఉంచుకోవడం సాధ్యమేనా? ఉంటే తగిన సూచనలు చేయండి.

- ఒక సోదరి, అనంతపురం



**జవాబు :** అమ్మా సహజంగా వయస్సు పెరిగే కొద్ది వృద్ధాప్య సమస్యలు తలెత్తుతాయి. ఆలోచన శక్తి మందగిస్తుంది. తాత్కాలిక మతిమరుపు ఆవహిస్తుంది. మరీ వయస్సు పెరిగిన తరువాత జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. మతిమరుపు సమస్యగా మారుతుంది. అయితే మంచి అలవాట్లు, ఆలోచనలు, వ్యాపకాలతో మెదడు పనితీరు మెరుగు పరచుకోవచ్చు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెదడును యవ్వనంగా మార్చుకోవచ్చని పరిశోధనలు చెపుతున్నాయి. శక్తివంతమైన శరీరంలో దృఢమైన మెదడు ఉంటుంది అంటారు. అంటే శారీరకంగా బలంగా ఉంటే మెదడుకూడా చురుగ్గా ఉంటుందని అర్థం. కాబట్టి పోషక విలువలు గల సమతుల ఆహారం తీసుకుంటూ ఉండాలి. శరీర బరువు పెరగకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం నిత్యం తేలికైన వ్యాయామాలు చేయాలి. వాకింగ్, యోగ చేయడం మంచిది. వీలైనంతవరకు నడవడం అలవాటు చేసుకోవాలి. రోజంతా ఎసి గదుల్లో గడపడం మానేసి ఉదయం, సాయంత్రం ఎండతగిలేలా చూడాలి. సత్సంబంధాలు, స్నేహితులను పెంచుకోవాలి. సానుకూల ఆలోచనలను అలవాటు చేసుకోవాలి. ఒత్తిళ్లను నియంత్రించడం లేదా నిర్వహించడం నేర్చుకోవాలి. రోజు సరిపడా నిద్రపోవాలి. మానసికంగా ఉత్తేజం కలిగే పనులు చేయాలి. నీళ్ళు ఎక్కువగా తాగడం చాల అవసరం. రక్తపోటు, మధుమేహం బారినపడకుండా జాగ్రత్త పడాలి. ఉంటే అదుపులో ఉంచుకోవాలి. దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఫాస్ట్‌ఫుడ్స్ తినడం మానేయాలి. పండ్లు కూరగాయలు ఎక్కువగా తినాలి. ఇలాంటి వాటిని పాటిస్తే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి మెరువుతుంది.

# నూడుల్స్ మసాలా పౌడర్



ఇన్‌స్టంట్‌గా అప్పటికప్పుడు చేసుకునే వాటిల్లో నూడుల్స్ ఒకటి. ఇది చాలా రుచిగా ఉంది, మనందరికీ నచ్చుతుందంటే.. అందులో వేసే పొడి వల్లే కదా! ఆ పౌడర్‌ను ఇంట్లోనే చేసుకోవచ్చు.

ఎలాగంటారా? ముందుగా ధనియాల పొడి 4 చెంచాలు, పంచదార పొడి, సోంపు, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మొక్కజొన్న పిండి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌండర్, మిరియాల పొడి..ఇవన్నీ అర చెంచా చొప్పున, పసుపు పావు చెంచా,రుచికి సరిపోయేంత ఉప్పు సిద్ధంగా ఉంచుకోవాలి.



ఇక చేయడం ఎలాగంటే ఒక పానరతలో ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, పసుపు వేసి కలపాలి. అందులో.. డ్రై.జింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాల పొడి, పంచదార పొడి, ఉప్పు, మొక్కజొన్న పిండి వేసి మళ్లీ కలపాలి. అన్నీ బాగా కలిశాయనుకున్నాక. తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి. ఈ కొలతల ప్రకారం మరింత కూడా చేసుకోవచ్చు. కానీ మరీ ఎక్కువ పరిమాణంలో చేసి నిలవుంచితే రుచి తగ్గుతుంది. అందువల్ల మితంగా కలపడమే మంచిది.

# భోళా సాయి !

**గతంలో సాయిబాబా** పేరు వినని వారు, సాయిభక్తులుగా మారటం సాయి సాహిత్యంలో గమనించదగిన అంశం. శ్రీ జగదీశ్ మున్నీ బొంబాయిలో అడ్వకేటు, ఘనత మహించిన శ్రీ కె.యం, మున్నీ కుమారుడు. జగదీశ్ మున్నీ ఆయన కుటుంబంతో ఒకసారి ప్రయాణం చేస్తుంటే (1948)లో రజాకర్లు ఆయన ప్రయాణం చేస్తున్న రైలును సర్వనాశనం చేయటం, తాము ఉన్న పెట్టె మాత్రం సురక్షితంగా ఉండటం, కేవలం సాయినాథుని కృప అని గ్రహించాడు. అంతమాత్రాన ఆయన సాయి భక్తుడు కాలేదు. 1053లో కుటుంబంలోని కలతల వలన, ఆ కలతలను సాయి బాబా తొలగించగలడని, సాయి బాబా ఫొటోను తెచ్చి పూజించసాగాడు. ఆయన ఆర్తిని, నమ్మకమును సాయి గమనించాడు.



ఆధ్యాత్మికం

చిక్కులు తొలగినవి. సాయి బాబా భక్తుడైనాడు జగదీశ్ మున్నీ. కాకతాళీయంగా చిక్కులు తొలగినవేమో అని శంకించుట మానలేదు. ఆయన ఇంకో రెండోండ్లు గడిచాయి. ఆయనలో ఏ మార్పు రాలేదు. మే నెలలో ఒకనాడు ఆయన సూరత్ నుండి బొంబాయికి రైలులో బయలుదేరాడు మొదటి తరగతిలో, రైలు ప్రయాణిస్తోంది. జగదీశ్ ఉదరంలోని రాళ్ళు ఆయనను బాధపెట్టసాగాయి. నిలబడకలేక, పరుండలేకపోయాడు. ఏమి చేయాలో అర్థంకాని అయోమయంలో ఉన్నాడు. అర్ధరాత్రి సమయానికి నెప్పి ఎక్కువైంది. మూత్రముతోపాటు రక్తం కూడా వస్తోంది. తట్టుకోలేక, ప్రక్కనే నిద్రిస్తున్న తోటి ప్రయాణికుడిని లేపి తన పరిస్థితి చెప్పి, గార్డును తీసుకురమ్మన్నాడు. గార్డు రైలులో ఎవరైనా డాక్టరు ఉన్నాడేమో అని ప్రయత్నించాడు. ఎవరూ లేరు. వచ్చే పాల్ఘాట్ స్టేషన్‌లో దిగి, అక్కడ ఉండే డాక్టర్లచే చికిత్స పొందమన్నాడు. జగదీశ్ దిగాడు. స్టేషన్‌లో డాక్టరు లేడు. జగదీశ్ బాధతో మెలికలు తిరిగిపోసాగాడు. డాక్టరుకు కబురు పంపితే రానన్నాడు. కారులాంటి ప్రయాణ సాధనంలేదు. చివరకు ఒంటెద్దు బండిలో డాక్టరు వద్దకు బయలుదేరాడు. దరిలో ఇక ఎవ్వరూ ఏమీ చేయలేరని గ్రహించి బాబాను ప్రార్థించాడు జగదీశ్. అదృష్టం బాగుంది. డాక్టరు ఇంట్లో ఉన్నాడు. చికిత్స చేశాడు. జగదీశ్ కోలుకున్నాడు. తనను శరణంటే చాలు, సాయిబాబా తనను నమ్మిన వారిని, నమ్మని వారిని కూడా కాపాడతాడు భోళా శంకరుని వలె. సాయి భోళా సాయిబాబా.



- యం.పి.సాయినాథ్

# ఛాంపియన్ ట్రోఫీకి భారత్‌పైనే చూపు



## పాక్‌లో పర్యటన కోసం ఒప్పించేందుకు ఐసిసి రెడీ

## బిసిసిఐపై ఒత్తిడి తెచ్చేలా పాక్ బోర్డు యత్నం

## అదనపు నిధులు కేటాయించిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ టోర్నీలో భరత్ ఆడేలా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తీవ్ర యత్నాలు చేస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఇదే సమయంలో ఛాంపియన్ ట్రోఫీకై పాకిస్థాన్ పర్యటనకు రావడం లేదనే సంకేతాలు వెలువడడంతో పాక్‌తో పాటు, అన్ని దేశాలు ఆతృతగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఈ మెగా టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు పిసిబి సమర్పించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారత్‌జట్టు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ ఏర్పాటు చేశారు. కానీ పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్‌క పంపేలా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)ను ఒప్పించే బాధ్యతను ఐసీసీకి పాక్ బోర్డు అప్పగించినట్లు తెలుస్తోంది. తాజాగా కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించింది. పన్ను విధివిధానాలు, వేదికల ఎంపిక, భారత్ జట్టుకు ఆతిధ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం నుండి అనుమతికి సంబంధించిన వివరాలు సైతం ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా ఏదో విధంగా టీమిండియాను పాక్ వచ్చేలా చేసే బాధ్యతను క్రికెట్ కౌన్సిల్‌కు అప్పగించినట్లు తెలియవచ్చింది. దీంతో ఇక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఖరారు చేయడం ఇప్పుడు ఐసీసీ పరిధిలో ఉంది. మరోపక్క భారత్ పాకిస్థాన్‌కు వెళ్లేలా ఒప్పించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో సంప్రదింపులు జరిపేందుకు ఐసీసీ యత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లక పోయినట్లయితే ప్రత్యమ్నాయ మార్గాలను సైతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లోనే మరో దేశంలో నిర్వహించాల్సిన అవకాశాలపై క్రికెట్ కౌన్సిల్ దృష్టిసారించింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లు మరో దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి తప్పనిసరి అయినట్లయితే అందుకు అవసరమైన అదనపు నిధులను సైతం బడ్జెట్‌లో కేటాయించడం విశేషం.



# మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ మరో విజయం

## డూప్లెసిస్ మెరుపు ఇన్నింగ్స్.. 37 పరుగుల తేడాతో ఓర్కాస్ ఓటమి

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషనల్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ తన ఖాతాలో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. సియాటిల్ ఓర్కాస్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 37 పరుగుల తేడాతో సూపర్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్తులు ఇప్పటికే ఖరారు కావడంతో ఈ మ్యాచ్ నామమాత్రంగానే సాగింది. సూపర్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. అనంతరం ఓర్కాస్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్ జట్టులోని డుప్లెసిస్ 17 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, ఒకసిక్స్, సావేజ్ 27 బంతుల్లో 45 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లుతో నాటౌట్‌గా మ ఎరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటడంతో ఓమోస్తరు స్కోరు చేసింది. విధ్వంసకర బ్యాటర్లు డెవాన్ కాన్వే ఒక్క పరుగు కూడా ఘోర వైఫల్యం చెందాడు. దీనికి తగినట్లుగా స్టోయినిస్ సైతం 11 పరుగులకే పరిమితమై నిరాశపరిచాడు. ఓర్కాస్ బౌలర్లలో అయాన్ దేశాయ్, డిమో పాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా, గానస్, సంద్రే బర్గర్, బ్రేస్‌వెల్ తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా 178 పరుగులు లక్ష్య ఛేదనలో ఓర్కాస్ దారుణంగా విఫలమైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఒట్నీల్ బార్టమన్ (4-0-20-3) నూర్ అహ్మద్ (4-0-19-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో చెలరేగిన సావేజ్ బౌలింగ్‌లోనూ (3-0-23-2) సత్తా చాటాడు. మిచెల్ సాంట్నర్ ఓ వికెట్ దక్కింది. ఓర్కాస్ ఇన్నింగ్స్‌లో డికాక్ 26 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఈ గెలుపుతో సంబంధం లేకుండానే సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ మ్యాచ్‌తో లీగ్ పూర్తయ్యాయి. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. భారత కాలమానం ప్రకారం ఈ నెల 25న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పోటీపడతాయి.

# విశ్వ క్రీడలకు 117 మంది భారత్ అథ్లెట్లు

## పూర్తి షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** పారిస్ వేదికగా ఈ నెల 26వ తేదీ నుండి ఒలింపిక్స్ ప్రారంభమవుతున్నాయి. ఈ క్రీడల్లో భారత్ దేశం తరపున 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరి జాబితాను భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ)



బుధవారం విడుదల చేసింది. ఒలింపిక్స్‌లో భారత్ నుండి 20 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో ఒక్కొక్కరు పోటీ పడుతుండగా, టేబ్బుల్ టెన్నిస్‌లో 8 మంది, బ్యాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్‌లో 6 గురు, ఆర్చరీలో 6 గురు, బాక్సింగ్‌లో 6 గురురు, గోల్ఫ్‌లో 4 గురు, టెన్నిస్‌లో ముగ్గురు, స్విమ్మింగ్స్‌లో ఇద్దరు, సెయిలింగ్‌లో ఇద్దరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 25 నుండి అగస్టు 4వ తేదీ వరకూ ఆర్చరీలోను, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ అథ్లెటిక్స్‌లో, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ బ్యాడ్మింటన్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ బాక్సింగ్, ఈ నెల 30 నుండి అగస్టు 4వ తేదీ వరకూ గుర్రపు స్వారీ, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ గోల్ఫ్, ఈ నెల 27 నుండి అగస్టు 8వ తేదీ వరకూ హాకీ, అగస్టు 2వ తేదీన జూడో, ఈ నెల 27 నుండి అగస్టు 3వ తేదీ వరకూ రోయింగ్, అగస్టు 1 నుండి 6వ తేదీ వరకూ సెయిలింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ షూటింగ్, ఈ నెల 28,29వ తేదీల్లో స్విమ్మింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ టేబుల్ టెన్నిస్, ఈ నెల 27 నుండి అగస్టు 4వ తేదీ వరకూ టెన్నిస్, అగస్టు 5 నుండి 11వ తేదీ వరకూ రెజ్లింగ్, అగస్టు 7వ తేదీన వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో జరిగే పోటీల్లో భారత్ పాల్గొంటోంది. కాగా వీరితో పాటు ఒలింపిక్స్ క్రీడకు 140 మంది సహాయ సిబ్బంది కూడా వెళుతున్నట్లు వెల్లడించింది. అథ్లెట్లతో పాటు, పారిస్ వెళుతున్న సహాయక సిబ్బందిలో 72 మంది ఖర్చులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరించనుంది. నిబంధనల ప్రకారం సహాయక సిబ్బంది సంఖ్య 67కు మించకూడదు. దీంతో ఐదుగురు వైద్య బృందం, సహాయక సిబ్బంది కలిపి మొత్తం 72 మందికి ప్రభుత్వం ఖర్చులు భరించనుంది.



# గౌతమ్ గంభీర్ శిక్షణ షురూ

**ఢిల్లీ:** భారత్ కొత్త కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతం గంభీర్ శిక్షణ మొదలుపెట్టాడు. శ్రీలంకతో ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు టీమిండియా ప్లేయర్లకు శిక్షణ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యాడు. టీ 20 సిరీస్ కోసం ఇప్పటికే శ్రీలంక చేరుకున్న టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. చీఫ్ కోచ్ గౌతమ్ ప్రాక్టీసులో సంజు శాంసన్‌కు బ్యాటింగ్‌లో చిట్కాలు చెప్పాడు. అలాగే ఆలౌరౌండర్ శివమ్ దూబేతో మెళుకువల గూర్చి ముచ్చటించాడు.

గంభీర్ కోచింగ్ టీమ్‌లో ప్రస్తుతం అభిషేక్ నాయర్, ర్యాన్‌టెన్ డస్కటె, దిలీప్, సాయిరాజ్ బహుతులే ఉన్నా రు. ఈ నెల 27వ తేదీన శ్రీలంకతో టీమిం డియా తొలి టీ 20 పోరులో తలపడనుంది.

# టీమిండియా భవిష్యత్ కెప్టెన్‌గా గిల్!



**ఢిల్లీ:** భారత జట్టుకు గత కొన్నేళ్లుగా చాలా మంది కెప్టెన్లు మారారు. తాజాగా ప్రధాన కెప్టెన్ రోహిత్ శర్మ రెస్ట్ తీసుకోవడంతో కెప్టెన్ల విషయంలో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా పరిమితి ఓవర్ల క్రికెట్‌లో దాదాపు అరడజను మంది భారత్ జట్టుకు నాయకత్వం వహించారు. హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, శుభమాన్ గిల్ ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటికే రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ 20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు మరో రెండు, మూడేళ్లలో వన్డే, టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు భవిష్యత్ కెప్టెన్ ఎవరనే విషయంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హింట్ ఇచ్చాడు. అద్భుత ప్రతిభ కలిగిన యువ ఆటగాడు శుభమాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా కితాబునిచ్చాడు. గిల్ ఎంతో ప్రతిభ గల ఆటగాడని, అతను మూడు ఫార్మాట్లలో ఆడతాడని వ్యాఖ్యానించాడు. డ్రెస్సింగ్ రూం నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా గత సంవత్సరంలో మంచి ఆటను కనపరిచాడని చెప్పాడు. సూర్య, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుండి మెళుకువలను నేర్చుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. గిల్‌లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అతను తన ఆటను కెప్టెన్సీను మెరుగు పరుచుకోవడానికి తాము అతనికి అనుభవాన్ని అందించాలని భావిస్తున్నట్లు అగార్కర్ అన్నాడు. కాగా రెండేళ్ల నుండి గిల్ తన బ్యాటింగ్‌తో జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. మూడు ఫార్మాట్‌లలో రెగ్యులర్ ప్లేయర్‌గా మారాడు. దీంతో అతన్ని ఇటీవలే ముగిసిన జింబాబ్వే టూర్‌కు యువ భారత్ జట్టుకు కెప్టెన్‌గా ప్రకటించారు ఈ సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో సిరీస్ గెలిచింది. ఇక తాజాగా శ్రీలంకతో జరగబోయే సిరీస్‌కు గిల్‌ను టీ 20, వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టీ 20ల్లో సూర్యకుమార్ యాదవ్ భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

## వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఓ దశలో 650 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోగా, చివరికి కాస్త కోలుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,343.38 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,750.51 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది, చివరికి 280.16 పాయింట్ల నష్టంతో 80,148.88 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.55 పాయింట్ల నష్టంతో 24,413.50 పాయింట్ల నష్టంతో 24,413.50పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువరూ.83.64గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,414 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం గరిష్టాల వద్ద కొనసాగుతున్నా, కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో దేశీయంగా బంగారం ధర తగ్గడం విశేషం.

# కటారియా ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 24:** స్మాల్ క్యాప్ కంపెనీ కటారియా ఇండస్ట్రీస్ స్టాక్ మార్కెట్లో బుధవారం బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్ల సొమ్మును డబుల్ చేశాయి. బుధవారం కటారియా ఇండస్ట్రీస్ షేర్లు మార్కెట్లో 90శాతం ప్రీమియంతో రూ.182.40వద్ద ఒక్కోటి లిస్ట్ అయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో షేరు గరిష్ట ధరను రూ.96గా నిర్ణయించింది. వాస్తవానికి కటారియా ఐపిఒ జులై 16 నుంచి 19వరకు రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.54.58 కోట్లను సమీకరించింది. విజయవంతంగా లిస్టింగ్ జరిగిన తర్వాత కటారియా ఇండస్ట్రీస్‌షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో స్టాక్ ధర రూ.191.50కి చేరాయి. ఇష్యూ ధర రూ.96తో పోలిస్తే కటారియా ఇండస్ట్రీస్ షేర్లు దాదాపు 100 శాతం పెరిగాయి. ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎమ్‌ఇ కేటగిరీలో లిస్టింగ్ రోజునే కంపెనీ షేర్లు ఇన్వెస్టర్ల సొమ్మును రెట్టింపు చేశాయి. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని యంత్రాల కొనుగోలుకు, రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా సునీలన కటారియా, అరుణ్ కటారియా,




అనుప్ కటారి యా ఉన్నారు. కటారియా ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 393.87 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 274.61 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో ఐపిఒలో 970.17 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 171.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1,15,200 ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.

# బడ్జెట్‌తో లాభపడ్డ, నష్టపోయిన కంపెనీలివే..

**ముంబై, జులై 24:** బడ్జెట్ రోజున దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ హెచ్చుతగ్గులు భారతీయ బిలియనీర్ల సంపదపై కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీల్లో లార్సెన్ అండ్ టూబ్రో, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు బడ్జెట్ రోజున నష్టపోయాయి. మార్కెట్లలో లాభపడిన షేర్ల యజమానులపై కాసుల పంట కురియగా, నష్టపోయిన స్టాక్స్ తమ యజమానుల విలువను తగ్గించాయి. బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం టాప్-10 బిలియనీర్లలో కేవలం ముగ్గురు మాత్రమే తమ సంపదలో క్షీణతను చూశారని వెల్లడైంది. ఈ క్రమంలో ముందుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సంపద 1.10 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయి అంబానీ విలువ 112 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఇక నష్టాల్లో రెండవ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ నిలిచారు. ఈయనకు చెందిన విప్రో షేర్లలో పతనం నికర విలువలో 123 మిలియన్ డాలర్ల పతనాన్ని కలిగించి 28.4 బిలియన్ డాలర్లకు చేరుకునేలా చేసింది. ఇక నష్టపోయిన వారిలో చివరి స్థానంలో కుమార మంగళం బిర్లా 200 మిలియన్ డాలర్ల సంపద కోల్పోయి 22.2 బిలియన్ డాలర్ల సందపతో మిగిలారు. ఇక నిర్మలమ్మ బడ్జెట్ ప్రధానంగా గౌతమ్ అదానీని సంతోషంలో ముంచేసిందని చెప్పుకోవచ్చు. అదానీ సందప 751 మిలియన్ డాలర్లు పెరిగి నికర విలువ 102 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే షాపూర్ మిస్త్రీ సంపద 219 మిలియన్‌డాలర్లు పెరిగి 40.50 బిలియన్ డాలర్లకు చేరుకుంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కుచెందిన శివ్ నాడార్ బడ్జెట్ రోజున




409 మిలియన్ డాలర్లు సంపాదించి నికర విలువను 37.2 బిలియన్ డాలర్లకు పెంచుకున్నారు. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ యజమాని సావిత్రి జిందాల్ సంపద 10.5 మిలియన్ డాలర్లు పెరిగి 33.7 బిలియన్ డాలర్లుగా మారింది. దిలీప్ షాంఘ్వీ నికర విలువ 264 మిలియన్ డాలర్లు పెరిగి 26.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక డీమార్ట్ రిటైల్ స్టోర్ల అధినేత రాధాకిషన్ దమానీ సంపద బడ్జెట్ ఒక్కరోజు 234 మిలియన్ డాలర్లు పెరిగి 24 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక లిస్టులో చివరిగా ఉన్న సునీల్ మిట్టల్ సందప స్వలనపంగా 4 మిలియన్ డాలర్లు మాత్రమే పెరగడంతో మొత్తం సంపద 23.2 డాలర్లకు చేరుకుంది.

# వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, జులై 24:** దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తం గత ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును పెంచింది. పెరిగిన ఈ కొత్త వడ్డీరేట్లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. పెంపు తర్వాత, సాధారణ పౌరులకు గరిష్ఠంగా 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం గరిష్ఠ వడ్డీరేటు లభిస్తుంది. బ్యాంకు తన అధికారిక సైట్‌లో పేర్కొన్నదాని ప్రకారం, వడ్డీరేట్లు ఇలా ఉన్నాయి. 7 నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3శాతం వడ్డీరేటు లభిస్తుంది. 30-45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50శాతం, 46 రోజుల నుంచి ఆరు నెలలలోపు ఎఫ్‌డిలపై 4.50శాతం, ఒక సంవత్సరం-15 నెలలలోపు 6.60శాతం, 15 నెలల నుంచి 18 నెలలలోపు 7.10శాతం వడ్డీరేటు లభిస్తుంది. 18




నెలలనుంచి 21 నెలలకు 7.25 శాతం, 21 నెలల నుంచి రెండు యేళ్ల పదకొండు నెలలలోపు 7శాతం వడ్డీరేటు లభిస్తుంది. అయితే సీనియర్ సిటిజన్లకు మరింత ఎక్కువ వడ్డీ ఉంది.

# డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలు తగ్గింపు

**న్యూఢిల్లీ, జులై 24:** రూపే డెబిట్ కార్డులు, యుపిఐ ద్వారా చేసే డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.3,500 కోట్లతో పోలిస్తే ఇటీవల ప్రవేశపెట్టిన పూర్తికాల బడ్జెట్‌లో కేటాయింపులను రూ.1,441 కోట్లకు తగ్గిస్తున్నట్లు చెప్పారు. గత యేడాది బడ్జెట్‌లో రూపే డెబిట్ కార్డులు, తక్కువ మొత్తంలో జరిగే బిహెచ్‌ఐఎం-యుపిఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు యూనియన్ రూ.2,485 కోట్లకు కేటాయించారు. ఫిబ్రవరి, 2024లో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లోనూ ఇందు కోసం రూ.3,500 కోట్లను ప్రతిపాదించారు. కానీ తాజా కేంద్ర పద్దుల లెక్కల్లో మాత్రం ఈ ప్రోత్సాహకాలను రూ.1,441 కోట్లకు తగ్గించారు. బడ్జెట్‌లో కేంద్రం విడుదల చేసే డిజిటల్ పేమెంట్ ప్రోత్సాహక నిధులు ఫిన్‌టెక్, బ్యాంకింగ్ పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని థర్డ్‌పార్టీ పేమెంట్ యాప్‌లు ఈ విభాగంలో ఆధిపత్యం సాగిస్తున్నాయని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆ సంస్థలు అందించే సేవల్లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు ఇబ్బందులుపడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. భారతీయ వ్యాపారు లావాదేవీలు 69 శాతం డిజిటల్ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. పాన్ షాపులు, పండ్లు, పూల విక్రయదారులు, ఫుడ్ స్టాల్స్, కిరాణా దుకాణాలు వంటి వీధి వ్యాపారులు కూడా డిజిటల్ పేమెంట్స్ మీద ఆసక్తి చూపుతున్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ లావాదేవీలు మరింత పెరుగుతాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.




# చమురు దిగుమతికి అమెరికా ఓకే!

**న్యూఢిల్లీ, జులై 24:** వెనిజువెలా నుంచి ముడిచమురు దిగుమతికి దేశీయ అతిపెద్ద చమురుశుద్ధి సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్'కు మార్గం సుగమమైనట్లు తెలిసింది. అందుకు అమెరికా అనుమతించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ కీలక వ్యక్తి వెల్లడించారు. ఆ దేశం నుంచి చమురు దిగుమతిపై అగ్ర రాజ్యం ఆంక్షలు విధించిన విషయం విదితమే. అనుమతి లభించినట్లు ఇటు రిలయన్స్ గానీ, అటు అమెరికా గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గత యేడాది వెనిజువెలా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న చమురులో 90శాతం వాటా రిలయన్స్‌దే కావడం విశేషం. అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేయడంతో భారత్ మళ్లీ అక్కడి నుంచి దిగుమతులు పునరుద్ధరించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో, ప్రతిపక్షాల మధ్య నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఒప్పందం కుదరటంతో అమెరికా ఆంక్షలు ఎత్తివేసింది. కానీ, దీన్ని అమలు చేయడంలో విఫలమవడంతో ఏప్రిల్‌లో తిరిగి విధించింది. అప్పటి నుంచి రిలయన్స్ సహా కొన్ని చమురు సంస్థలు చమురు దిగుమతి కోసం అమెరికా ట్రెజరీ విభాగానికి దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసి అనుబంధ కంపెనీ ఒఎన్‌జిసి విదేశ్ కూడా ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.